ఆదిశేషువుకి వెయ్యి నాలికలు ఉన్నాయట! కాని, జానకిరామయ్యగారి ధర్మపత్ని ఆదిశేషమ్మగారికి వెయ్యిన్నొక్క నాలికలున్నాయని ఆ ఇంట్లో నౌకరు మస్తాను నడిగితే చెపుతాడు. 'ఆ ఒక్క నాలిక ఎక్కువెలా వచ్చిందిరా?' అని ఎవరయినా వాణ్ణి వ్యంగ్యంగా అడిగితే — 'మరి, ఆ జానకిరామయ్య బాబు నాలి కేటయిపోనాది?' అని ఎదురు ప్రశ్న వేస్తాడు. అంతే కాదు, జానకిరామయ్యగారితో మాట్లాడేటప్పుడు— "సామీ! మీరు మరీ నాలిక లేని మనిసి, బాబూ!" అనెయ్యగలి చనువు, ధైర్యం ఆయన దగ్గర వాడికి ఉన్నాయి. అయితే, మస్తాను ఆ మాటలు అన్నప్పుడు జానకిరామయ్యగారు క్లైంట్ ఈస్ట్‌వుడ్‌లా ముఖం పెట్టి, వివేకానందునిలా నవ్వుతారు. "మరీ నీవి ఓఘాయిత్యం మాటలు కాని, నోట్లో నాలిక లేకపోతే కవర్ల మీద స్టాంపులు ఎలా అతికిస్తున్నామురా?" అంటారు. మస్తాను ఆ మాటలు అర్థంకాక తెల్లబోయి చూస్తాడు.

వీళ్ళ ముగ్గురి గురించి చెప్పి, కథానాయిక లలిత గురించి చెప్పకపోవటం అన్యాయమే అవుతుంది.

అలనాటి ప్రబంధ నాయిక వరూధినిని నేను చూడలేదు కాని, నా ఊహ ప్రకారం — పర్వత సానువుల్లో విహరిస్తున్న వరూధినిని బలవంతంగా గుంటూరు దగ్గరలోని ఆ పల్లెటూరుకు తీసుకొచ్చి, ఆమె కట్టుకున్న జిలుగు వస్త్రాలను ఊడబెరికి ఫుల్ వాయిల్ చీర కట్టబెట్టి, మెడలోని ఆభరణాలన్నీ తీసేసి సింపుల్‌గా ఒక లాకెట్ వేసి, చెవులకు ముత్యాల డ్రాప్స్ తగిలించి, వాలుజడ వేస్తే—అందంలో మాత్రం సరిగా లలిత లాగే ఉంటుం దనుకుంటాను.

* * *

గుంటూరు జిల్లాలో ఎండలు చాలా దారుణంగా ఉంటాయని వినటమేకాని, విశాఖపట్నంలో పుట్టి పెరిగిన నాకు ఆ విషయం చాలా ఆలస్యంగా అనుభవానికి వచ్చింది. కాలేజీలో ఇంజనీరింగ్ డిప్లమా పూర్తి చేసుకొని మొట్టమొదటిసారిగా గుంటూరు జిల్లాలోని ఆ పల్లెటూరు వెళ్ళాను. మండువేసవిలో, మధ్యాహ్నం పన్నెండు గంటల ప్రాంతంలో బస్సు నన్ను రోడ్డు మీద దింపేసి నిర్దాక్షిణ్యంగా దుమ్ము రేపుకుంటూ ముందుకు సాగిపోయింది. సాగిపోయిన బస్సునూ, మండిపోతున్న ఎండనూ క్షణంసేపు చూసి, విట్కార్చి చేతిలోని సూట్‌కేసుతో రోడ్డుకు ఆనుకొని ఉన్న చిన్న పాక హోటల్లో ప్రవేశించాను. అయితే, అది చిన్న హోటలు కాదనీ, ఆ ఊరికి చిన్న, పెద్ద ఏకైక హోటలు అదే ననీ తరవాత నాకు తెలిసింది.

సంబరం

ఫొటో—జి. వరసింగరావు (హైదరాబాదు)



రుమాలుతో ముఖంమీది చెమటను ఒత్తుకుంటూ హోటలు అంతా కలయజూశాను. పాకలో ఒక వారగా తినుబండారాలు పేర్చే బీరువా, దాని రంగును కోల్పోయి నల్లని మొరడులా నిలబడి ఉంది. అది పూర్వాశ్రమంలో అద్దాల బీరువా అని తెలియటానికి చిహ్నంగా పగిలిన ఒక అద్దం పెంకు మాత్రం తలుపు మీద నిలిచి ఉంది. బీరువా లోని మూడు అరల్లోనూ రెండు మూడు ఖాళీ ప్లేట్లు, పొట్లాలు కట్టే ఆకులు, దారం రీలు తప్ప తినుబండారాలేమీ లేవు!

వంట గదిలోకి సర్వరు వెళ్ళటానికీ, లోపలి పొగ బయటకు రావటానికీ బీరువా వెనకగా ఒక దారి ఉంది. ఆ పాకలో కాళ్ళు విరిగిన నాలుగు టేబిల్సు, ఏ డెనిమిది బెంచీలు చెదురు మదురుగా పేర్చబడి ఉన్నాయి. పొగ మారిపోయిన రెండు రాటలకూ ఉరిపోసినట్టు వేంకటేశ్వర స్వామి బొమ్మ, లక్ష్మీదేవి బొమ్మ తగిలించబడి ఉన్నాయి. ఆ పటాలు రెండూ గాలికి ఇటూ అటూ ఊగి వింత శబ్దం చేస్తున్నాయి.

ముందుగా మంచినీళ్ళు, తరవాత కాఫీ తీసుకు రమ్మని సర్వరుకు చెప్పాను.

"మన దే ఊరు, సామీ?"

పక్క బెంచీ మీద కూర్చుని టిఫిన్ తింటున్న కుర్రాడి వేపు చూశాను. అతనికి సుమారు పదునాలుగేళ్ళు ఉంటాయి. అతని ముఖం నల్లగా ఉన్నా అందంగా ఉంది. అతని కనులు మరీ అంత పెద్దవి కాకపోయినా, స్వచ్ఛంగా ఉన్నాయి. అతడు వేసుకున్న దుస్తులు చిరిగినవే అయినా, మాసిపోయి లేవు. గాలికి అల్లరిగా రేగి నుదుట మీద పడుతున్న ఉంగరాల జుత్తు అతని ముఖానికి అందం చేకూర్చిందని అనుకున్నాను.

నా సమాధానంకోసం టిఫిన్ తినటం ఆపి ఆత్రంగా నా వంక చూస్తున్నాడు.

"వైజాగ్" అన్నాను.

"వాయిజాగు అంటే ఇశాపట్నమేనా, సామీ?" అన్నాడు.


అతడి మాటలకు నవ్వుకుంటూ అవునన్నట్లు తల ఊపాను.

"ఇక్క డెవరేనా బంధుగు లున్నారా?"

ఇంకొక సమయంలో ఇలాటి ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటే నిజానికి నాకు చికాకు కలిగి ఉండేది. కాని, నా కీ ఊరు కొత్త. ఇదే ప్రథమంగా రావటం. 'ఊళ్లో కనీసం చిన్న లాడ్జి అయినా దొరకకపోతుందా?' అనే ధైర్యంతో వచ్చేశాను కాని, ఈ ఊళ్లో దిగి పరిసరాలు పరికించాక ఆ ఆశ కాస్తా హరించిపోయింది.

ఇప్పుడు ఈ గ్రామంలో నే నొక చిన్న గది సంపాదించుకోవాలి. లేకపోతే రోజూ సాయంత్రం గుంటూరు వెళ్ళి, ఉదయాన్నే వస్తూ ఉండాలి. గ్రామస్థులతో పరిచయం నా కిప్పుడు ఎంతయినా అవసరం. అదీకాక, ఆ కుర్రాడు అడిగే తీరులోని నమ్రత, కంఠంలోని కుతూహలం గమనించాక అతనికి ఓపికగా సమాధానాలు చెప్పాలనిపించింది. సర్వరు తెచ్చిన మంచినీళ్ళు గటగటా తాగేసి ఖాళీ గ్లాసు టేబిలు మీద ఉంచుతూ అన్నాను:

"బంధువు లెవళ్ళూ లేరు. కెనాల్సు ఆఫీసులో



# కెటలిస్ట్

ఉద్యోగం అయింది. అందుకని వచ్చాను. ఆ ఆఫీసు ఎక్కడుందో తెలుసా?"

అతని ఎడల నేను ఆమ్మాత్రం శ్రద్ధ చూపించటంతో అతని ముఖంలో ఆనందం తొంగిచూసింది.

"అయితే, మీరు కాలవలోళ్లన్న మాట!" అన్నాడు.

కాలవలోళ్ళంటే నాగార్జునసాగర్ కెనాల్సులో ఉద్యోగం చేస్తున్న వాళ్ళని అర్థం కావటానికి నాకు కొన్ని నిమిషాలు పట్టింది. తరవాత ఆతని పరిభాషకు వచ్చింది.

"తొందరగా కాఫీ తాగు, సామీ! నేను తీసుక పోతాను! అది మా ఈదిలోనే ఉన్నాది" అన్నాడు.

నేను కెనాల్సు ఉద్యోగినని తెలిశాక వాడి చూపుల్లో నా ఎడల భక్తి పెరిగిపోయింది.

కాఫీ తాగుతున్నాను.

"గట్టయితే, సామీ! మా ఊరికి సాగరు నీళ్ళు ఎప్పుడొస్తాయంట?" అన్నాడు.

"ఏమో, నాకు తెలియదు. ఆఫీసులో చేరితేకాని ఆ విషయాలేమీ తెలియవు. ఇంతకూ నీ పేరేమిటి?"

"మస్తాను! మా యమ్మకి నా కంటె ముందు పది మంది పుట్టి పోయినా రంట! నేను బతికి బట్టకడితే మస్తానయ్య పేరెట్టుకుంటానని మా యమ్మ మొక్కుకున్నా దంట!" అన్నాడు.

"చూడు, మస్తానూ! అద్దెకు ఈ ఊళ్లో గది ఏదయినా దొరుకుతుందా?" అన్నాను.

"మా శేషమ్మగా రింట్లో గది ఖాళీగానే ఉంది గందా? ఈ మధ్యనే మాధవరావు సూపరువోయిజరు ఖాళీచేసి వెళ్లిపోయినాడు. ఆయనకి రాజమండ్రం ట్రాన్సుపరు అయిపోనాదంట!"

మస్తాను యాసతో మాట్లాడుతూ ఉంటే విన టానికి నా కెంతో మధురంగా ఉంది. ఆ మాధుర్యం నిజానికి అతని యాసలో లేదు; గొంతులో ఉంది.

"మరి ఆ గది అద్దెకు ఇస్తారా?"

"ఓ!" అన్నాడు ధైర్యంగా.

నాకు గుండెల మీద నుండి ఏదో పెద్ద బరువు దింపుకున్నట్లయింది. ఆ క్షణంలో మస్తాను నా కంటికి ఆపద్బాంధవుడిలా కనుపించాడు.

కాఫీ తాగడం ముగించి, మస్తాను బిల్లు కూడా నేనే చెల్లించాను. అందుకు అతడు చాలా మొహమాటం

**—ద్విభాష్యం రాజేశ్వరరావు**

పడ్డాడు. నేను వద్దంటున్నా వినకుండా నా సూట్‌కేసు భుజాన పెట్టుకుని బయలుదేరాడు. దారిలో అనేక విషయాలు నేను అడక్కుండానే చలాకీగా చెపుతూ నడిచాడు.

శేషమ్మగా రింట్లో అతడు నౌకరుగా పని చేస్తున్నట్లు, అతని ఆలనా పాలనా అన్నీ వాళ్లే చూసు కుంటున్నట్లూ అతని మాటలలో నా కర్థమయింది.

"శేషమ్మగారి భర్త ఏం చేస్తూ ఉంటారు?" అన్నాను మస్తానుతో.

"ఆ బాబుకేటి మహరాజు నాగ పక్కేసుకుని చుట్ట కాల్చుకుంటూ వీథొరండాలో కూరుసుంటారు. ఆజ మాయిసీ అంతా ఆ యమ్మదే. ఆరికి ఈ సుట్టు పక్కల భూము లున్నాయి. పొగాకు నాటడం లగాయతు అమ్మటం వరకూ అంతా ఆవిడే చూసుకుంటారు" అన్నాడు.

'అదృష్టవంతుడు ...' అనుకున్నాను మనసులో.

అనుకోవటమే కాదు, ఆ మాటే పైకి కూడా అనేశాను.

"ఆ బాబు అదురుష్టవంతుడే కాని, ఆ యమ్మ జాతకం జాస్తి బాబూ!" అన్నాడు.

మస్తాను వైపు ఆశ్చర్యంగా చూశాను.

"వాళ్ళకి పిల్లలు లేరా?" అన్నాను.

"ఒక్కతే అమ్మాయి, బాబూ! లలితమ్మగోరు. రాజమండ్రం కాలేజీలో చదివి నిరుడే ఇంటి కొచ్చేసినారు. ఎప్పుడూ ఏయో పుస్తకాలు చదూకోటంతప్ప ఆ యమ్మ గట్టిగా నోరయినా ఇప్పరు. ఆ యమ్మ కానా మంచోరులే..."

మస్తాను చెప్పే మాటలు శ్రద్ధగా వింటూ నడుస్తున్నాను. శేషమ్మగారినీ, ఆవిడ భర్తనీ, లలితనూ— నాకు తెలియకున్న మనస్తత్త్వాలను బట్టి — రూపకల్పన చేసుకుంటున్నాను.

"ఇలు పక్క సందులోకి తిరుగు, బాబూ!... అదిగో, ఆ ఇల్లే!" మస్తాను నా కా ఇంటిని చూపిస్తూ చకచకా నా ముందు నడుస్తున్నాడు.

ఆ ఇంటి చుట్టూ రాళ్ళు పేర్చిన ఎత్తయిన ప్రహరీ ఉంది. ప్రహరీకి అక్కడక్కడ చేసిన చెక్క సున్నం బెల్లులు ఊడిపోయి ఉంది. ఇల్లు బాగా పెద్దదే అయినా, బాగా పాతదని గోడల్నిబట్టీ, పెంకుల్నిబట్టీ తెలుస్తోంది. గేటు నుండి లోపలి వరండా వరకూ ముందు చాలా ఖాళీ జాగా ఉంది. వరండా వరకూ వెళ్ళటానికి కడప నాపరాళ్ళు మెట్లులా పేర్చారు. ఖాళీ జాగాలో దక్షిణ తెరిపిన ఒక మూలగా పెద్ద జాజి పందిరి, పందిరి క్రిందుగా చేమంతి గోలెలు ఉన్నాయి.

వరండాలో వాలు కుర్చీలో కూర్చుని చుట్ట కాల్చుకుంటున్న ముసలాయన నన్ను అదోలా చూసి తరవాత మస్తాను వైపు తిరిగి కళ్ళు చిట్లించాడు. మస్తాను నా సూట్‌కేసు వరండాలో ఉంచి, ముసలాయన కళ్ళతో అడిగిన ప్రశ్న తనను కాదన్నట్లు లోనికి వెళ్ళిపోయాడు.

"నమస్కారం!" అన్నాను వరండా మెట్లెక్కుతూ.

ముసలాయన చేతిలోని చుట్ట విసిరేసి, "రండి, రండి! అలా కూర్చోండి!" అంటూ ఎదర నున్న పాత కుర్చీలు చూపించారు.

"నా పేరు కృష్ణమూర్తి. నాగార్జునసాగర్ కెనాల్సు ఆఫీసులో ఉద్యోగ మయింది. ఈ దినమే చేరాలి. బస్సు దిగి కాఫీ తాగుతూంటే మీ మస్తాను కనుపించాడు. ఈ ఇంట్లో గది ఏదో ఖాళీగా ఉందంటే..."

"అవు న్నాయనా, ఖాళీగానే ఉంది. అద్దె పాతిక రూపాయిలు. కానీ తగ్గదు. రాత్రి పది దాటితే కరెంటు కాల్చకూడదు. గదిలో పేకాట ఆడకూడదు. నీ ఇష్ట మయితే దిగు. అద్దె మాత్రం ఏ నెల కా నెల ఎడ్వాన్సుగానే ఇవ్వాలి ..." కంచులాంటి కంఠం విని పక్కకు చూశాను. తలుపు దగ్గర గడప అవతలగా ఆవిడ నిలబడి ఉంది. ఆవిడే ఆదిశేషమ్మగారని పోల్చుకోవటానికి నాకు ఎంతోసేపు పట్టలేదు. కొద్ది సెకన్లు మాత్రమే అవసర మయ్యాయి.

కాస్త స్థూలంగా ఉన్న శరీరం ఆవిడది. భుజాల మధ్య నుండి మొహం పుట్టినట్లు చాలా పొట్టి మెడ. మెడ నిండా నగలు. ఆ నగలే లేకపోతే అసలు మెడ కనుపించే అవకాశమే లేదు. చిన్న ముఖంలో వెతికితేనే కాని కనుపించని చింతాకుల్లాంటి కళ్ళు. ముఖానికీ, శరీరానికీ పొంతన లేదు. ఎవరి ముఖమో తీసుకొచ్చి ఆవిడ శరీరానికి అతికినట్లుంది!

ఆవిడ రంగంలోకి రాగానే ముసలాయన తన పాత్ర ముగిసినట్లు వాలు కుర్చీలోకి వాలిపోయారు.

నేను కాస్త తడబడుతూ, "అబ్బే! నాకు సిట్లుపేక ఆడే అలవాటు లేదండీ. ఇక పోతే — కరెంటు సంగతి మాత్రం కాస్త చిక్కే. నాకు రాత్రి పదకొండు గంటల వరకూ చదువుకునే అలవాటుంది. అదీ కాక ఐ. ఇ. పరీక్షలకు కూడా కడదా మనుకుంటున్నాను. ఒక వేళ నా వల్ల కరెంటు ఎక్కువ కాలే, ఆ డబ్బు నేను ఇచ్చేస్తా లెండి" అన్నాను.

నాకు పేకాట అలవాటు లేనందుకు ఆవిడ చాలా సంబరపడింది. కరెంటు గురించి మాత్రం కాస్త ఇబ్బందిగా ముఖం పెట్టింది.

"సరే, చూస్తానులే. డబ్బు దగ్గర నిక్కచ్చిగా ఉండటం మంచిదని ముందే చెప్పాను — ఏం అనుకోకు, నాయనా!" అని, "మస్తానూ, గది తుడిచి సూట్‌కేసు అందులో పెట్టు" అంటూ మస్తానుకు ఆర్డరు జారీ చేసి లోనికి వెళ్ళిపోయింది ఆవిడ.

"బాబూ! మంచినీళ్ళు తాగుతావా? బాగా ఎండన పడి వచ్చావు!" అంటూ ఆప్యాయంగా అడిగారు ముసలాయన.

"ఇవ్వండి" అన్నాను.

ఆయన కుర్చీలోంచి లేచి లోనికి వెళ్ళి రాగిచెంబులో మంచి నీళ్ళు తీసుకొచ్చారు. నీళ్ళన్నీ తాగి చెంబు పక్కను ఉంచుతూ ఉంటే— "మరి కొంచెం కావాలా?" అన్నారు.

మంచినీళ్ళ కంటె తీయగా ఉంది ఆయన చూపే ఆప్యాయత.

"థాంక్స్! ఇక అక్కర లేదండీ" అన్నాను.

"రండి, బాబూ, గది తుడిచేశాను" అంటూ మస్తాను పిలిచాడు.

గదిని కనీసం చూడనయినా చూడకుండా అద్దెకు ఒప్పేసుకున్న నేను, ఆ గదిలోకి వెళ్ళాక నచ్చపోతే దను కున్నాను.

## చింత

చిత్రం — కె. ఎల్లయ్య (తాడూరు)



గది బాగా విశాలంగానే ఉంది. లోపలి గోడలన్నీ శుభ్రంగానే ఉన్నాయి. దక్షిణం వైపు పెద్ద కిటికీ ఉంది. కిటికీ ఎదుటి వైపున పెద్ద అల్మారా ఉంది. ఇంతకు ముందు గదిలో అద్దెకున్నాయన రసికతకు చిహ్నంగా 'ఫిలిమ్ ఫేర్' లోని సినీ తారల రంగుల బొమ్మలు అక్కడక్కడ గోడలకు అతికించి ఉన్నాయి.

మస్తాను తెచ్చిన సూట్‌కేసు అందుకొని లోపల ఉంచాను.

"మరి నే ఎల్తాను, సావీ. ఎందుకేనా కావలిస్తే పిలవండి" అన్నాడు మస్తాను.

జేబులోంచి రూపాయి తీసి వాడి చేతుల్లో ఉంచాను.

"ఇదెందుకు, సావీ?" అన్నాడు ఆశ్చర్యంగా ముఖం పెట్టి.

"సూట్‌కేసు తీసుకొచ్చావుగా!" అన్నాను.

చాలా మొహమాటపడుతూనే దాన్ని తీసుకున్నాడు.

మస్తానును పంపించి తలుపులు దగ్గరగా పెట్టి, కిటికీ తలుపులు తెరిచాను.

కిటికీ అవతలివైపు ఆవరణలో పెద్ద మునగ చెట్టుంది. నిండా కాడలు వేలాడుతున్నాయి. కింద వైపు వంగిన కొమ్మలను అందుకొని కాడలు తెంపటానికి చెంగు చెంగున ఎగురుతూంది ఒక అమ్మాయి. కిటికీ తలుపులు తెరిచిన శబ్దం విని నా వైపు చూసి తెంపిన కాడలు పట్టుకొని ఇంట్లోకి వెళ్ళిపోయింది. ఆ అమ్మాయే బహుశః లలిత అయి ఉంటుందనుకున్నాను.

* * *

ఆ మధ్యాహ్నం మూడు గంటలకు ఆఫీసుకు వెళ్ళి జాయినింగు రిపోర్టు ఇచ్చాను. అసిస్టెంటు ఇంజనీరు గారు ఉండే ఇంట్లోనే రెండు గదులు 'సబ్ డివిజన్' ఆఫీసుగా వాడుతున్నారు. ఆ ఆఫీసులో ఇంకా ఇద్దరు సూపర్‌వైజర్లు, ఇద్దరు గుమాస్తాలు, ఆఫీసు ప్యూన్లు ఉన్నారు. అందరికీ ఎ. ఇ. గారు నన్ను చూపించి పరిచయం చేశారు.

సాయంకాలం ఆఫీసు నుండి వచ్చిన తరవాత గుంటూరు వెళ్ళి నాకు అవసరమయిన సామాన్లు అన్నీ కొని తెచ్చుకున్నాను.

రెండు దినాలు గడిచాయి. ఈ రెండు రోజుల్లోనూ ఆ ఇంట్లో ఆదిశేషమ్మ గారి కంఠం తప్ప మిగిలిన వాళ్ళ మాటలు నాకు వినబడలేదు. మస్తాను చెప్పిన మాటలు అతిశయోక్తులుకా వని నాకు కొంతవరకు అవగత మయింది.

ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు లోడ్జు వీధికు వెళ్ళి కాఫీ త్రాగి వద్దామని షర్టు వేసుకుంటున్నాను.

తలుపు తట్టిన శబ్దమయింది.

వెళ్ళి తలుపు తీశాను.

ఎదురుగా కాఫీ కప్పుతో ఒక అమ్మాయి నిలబడి ఉంది. వయసు సుమారు పద్ధెనిమి దేళ్ళు ఉండచ్చు. కాచిన బంగారు వన్నె దేహచ్ఛాయ. ఊదా రంగు చీర, అదే రంగు జాకెట్టు వేసుకుంది. మెడలో పొడుగు గొలుసుతో ఒక లాకెట్ వేలాడుతూంది. చెవులకు ముత్యాల డ్రాప్స్. నుదుట దోసగింజంత తిలకం. చాలా నిరాడంబరంగా అలంకరించుకున్నా, చాలా అందంగా ఉంది. నేను వచ్చిన నాడు మునక్కాడలు కోసిన అమ్మాయి ఈమే అని పోల్చుకోవటానికి నాకు ఎంతో సేపు పట్టలేదు.

అనుకోవటమే కాదు, ఆ మాటే పైకి కూడా అనేశాను.

"ఆ బాబు అదురుష్టవంతుడే కాని, ఆ యమ్మ జాలుం జాస్తి బాబూ!" అన్నాడు.

మస్తాను వైపు ఆశ్చర్యంగా చూశాను.

"వాళ్ళకి పిల్లలు లేరా?" అన్నాను.

"ఒక్కతే అమ్మాయి, బాబూ! లలితమ్మగోరు. రాజమండ్రం కాలేజీలో చదివి నిరుడే ఇంటి కొచ్చిసినారు. ఎప్పుడూ ఏయో పుస్తకాలు చదూకోటంతప్ప ఆ యమ్మ గట్టిగా నోరయినా విప్పరు. ఆ యమ్మ కానా మంచోరులే.."

మస్తాను చెప్పే మాటలు శ్రద్ధగా వింటూ నడుస్తున్నా ం. శేషమ్మగారినీ, ఆవిడ భర్తనీ, లలితనూ— వాడు చెప్తున్న మనస్తత్వాలను బట్టి — రూపకల్పన చేసుకుంటున్నాను.

"ఇటు పక్క సందులోకి తిరుగు, బాబూ!... అదిగో, ఆ ఇల్లే" మస్తాను నా కా ఇంటిని చూపిస్తూ చకచకా నా ముందు నడుస్తున్నాడు.

ఆ ఇంటి చుట్టూ రాళ్ళు పేర్చిన ఎత్తయిన ప్రహరీ ఉంది. ప్రహరికి అక్కడక్కడ చేసిన చెక్కపుష్పం బొల్లులు ఊడిపోయి ఉంది. ఇల్లు బాగా పెద్దదే అయినా, బాగా పాతదని గోడల్నిబట్టీ, పెంకుల్నిబట్టీ తెలుస్తోంది. గేటు నుండి లోపలి వరండా వరకూ ముందు చాలా ఖాళీ జాగా ఉంది. వరండా వరకూ వెళ్ళటానికి కడప నాపరాళ్ళు మెట్లులా పేర్చారు. ఖాళీ జాగాలో దక్షిణ తెరిపిన ఒక మూలగా పెద్ద జాజి పందిరి, పందిరి క్రిందుగా చేమంతి గోలేలు ఉన్నాయి.

వరండాలో వాలు కుర్చీలో కూర్చుని చుట్ట కాల్చుకుంటున్న ముసలాయన నన్ను అదోలా చూసి తరవాత మస్తాను వైపు తిరిగి కళ్ళు చిటించాడు. మస్తాను నా సూట్ కేసు వరండాలో ఉంచి, ముసలాయన కళ్ళతో అడిగిన ప్రశ్న తనను కాదన్నట్లు లోనికి వెళ్ళిపోయాడు.

"నమస్కారం!" అన్నాను వరండా మెట్లెక్కుతూ.

ముసలాయన చేతిలోని చుట్ట విసిరేసి, "రండి, రండి! అలా కూర్చోండి!" అంటూ ఎదర నున్న పాత మ్మాలు చూపించారు.

"నా పేరు కృష్ణమూర్తి. నాగార్జునసాగర్ కెనాల్సు ఆఫీసులో ఉద్యోగ మయింది. ఈ దినమే చేరాలి. బస్సు దిగి కాఫీ తాగుతూంటే మీ మస్తాను కనుపించాడు. ఈ ఇంట్లో గది ఏదో ఖాళీగా ఉందంటే..."

"అవు న్నాయనా, ఖాళీగానే ఉంది. అద్దె పాతిక రూపాయలు. కానీ తగ్గదు. రాత్రి పది దాటితే కరెంటు కాల్చకూడదు. గదిలో పేకాట ఆడకూడదు. నీ ఇష్ట మయితే దిగు. అద్దె మాత్రం ఏ నెల కా నెల ఎడ్వాన్సు గానే ఇవ్వాలి ..." కంచులాంటి కంఠం విని పక్కకు చూశాను. తలుపు దగ్గర గడప అవతలగా ఆవిడ నిలబడి ఉంది. ఆవిడే ఆదిశేషమ్మగారని పోల్చుకోవటానికి నాకు ఎంతోసేపు పట్టలేదు. కొద్ది సెకన్లు మాత్రమే అవసర మయ్యాయి.

కాస్త స్థూలంగా ఉన్న శరీరం ఆవిడది. భుజాల మధ్య నుండి మొహం పుట్టినట్లు చాలా పొట్టి మెడ. మెడ నిండా నగలు. ఆ నగలే లేకపోతే అసలు మెడ కనుపించే అవకాశమే లేదు. చిన్న ముఖంలో వెతికితేనే కాని కనుపించని చింతాకుల్లాంటి కళ్ళు. ముఖానికీ, శరీరానికీ పొంతన లేదు. ఎవరి ముఖమో తీసుకొచ్చి ఆవిడ శరీరానికి అతికినట్లుంది!

ఆవిడ రంగంలోకి రాగానే ముసలాయన తన పాత్ర ముగిసినట్లు వాలు కుర్చీలోకి వాలిపోయారు.

నేను కాస్త తడబడుతూ, "అబ్బే! నాకు పేకాట ఆడే అలవాటు లేదండీ. ఇక పోతే — కరెంటు సంగతి మాత్రం కాస్త చిక్కే. నాకు రాత్రి పదకొండు గంటల వరకూ చదువుకునే అలవాటుంది. అదీ కాక ఐ. ఏ. ఎస్. పరీక్షలకు కూడా కడదా మనుకుంటున్నాను. ఒక వేళ నా వల్ల కరెంటు ఎక్కువ కాల్తే, ఆ డబ్బు నేను ఇచ్చేస్తా లెండి" అన్నాను.

నాకు పేకాట అలవాటు లేనందుకు ఆవిడ చాలా సంబరపడింది. కరెంటు గురించి మాత్రం కాస్త ఇబ్బందిగా ముఖం పెట్టింది.

"సరే, చూస్తానులే. డబ్బు దగ్గర నిక్కచ్చిగా ఉండటం మంచిదని ముందే చెప్పాను —ఏం అనుకోకు, నాయనా!" అని, "మస్తానూ, గది తుడిచి సూట్ కేసు అందులో పెట్టు" అంటూ మస్తానుకు ఆర్డరు జారీ చేసి లోనికి వెళ్ళిపోయింది ఆవిడ.

"బాబూ! మంచినీళ్ళు తాగుతావా? బాగా ఎండన పడి వచ్చావు!" అంటూ ఆప్యాయంగా అడిగారు ముసలాయన.

"ఇవ్వండి" అన్నాను.

ఆయన కుర్చీలోంచి లేచి లోనికి వెళ్ళి రాగిచెంబుతో మంచి నీళ్ళు తీసుకొచ్చారు. నీళ్ళన్నీ తాగి చెంబు పక్కన ఉంచుతూ ఉంటే— "మరి కొంచెం కావాలా?" అన్నారు.

మంచినీళ్ళ కంటె తియగా ఉంది ఆయన చూపే ఆప్యాయత.

"థాంక్స్! ఇక అక్కర లేదండీ" అన్నాను.

"రండి, బాబూ, గది తుడిచేశాను" అంటూ మస్తాను పిలిచాడు.

గదిని కనీసం చూడనయినా చూడకుండా అద్దెకు ఒప్పేసుకున్న నేను, ఆ గదిలోకి వెళ్ళాక నష్టపోలే దను కున్నాను.

చింత

చిత్రం—కె ఎల్లయ్య ( తాడూరు )



గది బాగా విశాలంగానే ఉంది. లోపలి గోడలన్నీ శుభ్రంగానే ఉన్నాయి. దక్షిణం వైపు పెద్ద కిటికీ ఉంది. కిటికీ ఎదుటి వైపున పెద్ద అల్మారా ఉంది. ఇంతకు ముందు గదిలో అద్దెకున్నాయన రసికతకు చిహ్నంగా 'ఫిలిమ్ ఫేర్' లోని సినీ తారల రంగుల బొమ్మలు అక్కడక్కడ గోడలకు అతికించి ఉన్నాయి.

మస్తాను తెచ్చిన సూట్ కేసు అందుకొని లోపల ఉంచాను.

"మరి నే వెళ్తాను, సామీ. ఏమయినా కావలిస్తే పిలవండి" అన్నాడు మస్తాను.

జేబులోంచి రూపాయి తీసి వాడి చేతుల్లో ఉంచాను.

"ఇదెందుకు, సామీ?" అన్నాడు ఆశ్చర్యంగా ముఖం పెట్టి.

"సూట్ కేసు తీసుకొచ్చావుగా!" అన్నాను.

చాలా మొహమాటపడుతూనే దాన్ని తీసుకున్నాడు.

మస్తానును పంపించి తలుపులు దగ్గరగా పెట్టి, కిటికీ తలుపులు తెరిచాను.

కిటికీ అవతివైపు ఆవరణలో పెద్ద మునగ చెట్టుంది. నిండా కాడలు వేలాడుతున్నాయి. కింద వైపు వంగిన కొమ్మలను అందుకొని కాడలు తెంపటానికి వెంగు వెంగున ఎగురుతూంది ఒక అమ్మాయి. కిటికీ తలుపులు తెరిచిన శబ్దం విని నా వైపు చూసి తెంపిన కాడలు పట్టుకొని ఇంట్లోకి వెళ్ళిపోయింది. ఆ అమ్మాయే బహుశః లలిత అయి ఉంటుందనుకున్నాను.

* * *

ఆ మధ్యాహ్నం మూడు గంటలకు ఆఫీసుకు వెళ్ళి జాయినింగు రిపోర్టు ఇచ్చాను. అసిస్టెంటు ఇంజనీరు గారు ఉండే ఇంట్లోనే రెండు గదులు 'సబ్ డివిజన్' ఆఫీసుగా వాడుతున్నారు. ఆ ఆఫీసులో ఇంకా ఇద్దరు సూపర్ వైజర్లు, ఇద్దరు గుమాస్తాలు, ఆఫీసు ప్యూన్లు ఉన్నారు. అందరికీ ఎ. ఇ. గారు నన్ను చూపించి పరిచయం చేశారు.

సాయంకాలం ఆఫీసు నుండి వచ్చిన తరవాత గుంటూరు వెళ్ళి నాకు అవసరమయిన సామాన్లు అన్నీ కొని తెచ్చుకున్నాను.

రెండు దినాలు గడిచాయి. ఈ రెండు రోజుల్లోనూ ఆ ఇంట్లో ఆదిశేషమ్మ గారి కంఠం తప్ప మిగిలిన వాళ్ళ మాటలు నాకు వినబడలేదు. మస్తాను చెప్పిన మాటలు అతిశయోక్తులుకా వని నాకు కొంతవరకు అవగత మయింది.

ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు లోపల్ని వీథదకు వెళ్ళి కాఫీ త్రాగి వద్దామని షర్టు వేసుకుం టున్నాను.

తలుపు తట్టిన శబ్దమయింది.

వెళ్ళి తలుపు తీశాను.

ఎదురుగా కాఫీ కప్పుతో ఒక అమ్మాయి నిలబడి ఉంది. వయసు సుమారు పద్ధెనిమి దేళ్ళు ఉండవచ్చు. కాచిన బంగారు వన్నె దేహచ్ఛాయ. ఊదా రంగు చీర, అదే రంగు జాకెట్టు వేసుకుంది. మెడలో పొడుగు గొలుసుతో ఒక లాకెట్ వేలాడుతూంది. చెవులకు ముత్యాల డ్రాప్స్. నుదుట దోసగింజంత తిలకం. చాలా నిరాడంబరంగా అలంకరించుకున్నా, చాలా అందంగా ఉంది. నేను వచ్చిన నాడు మునక్కాడలు కోసిన అమ్మాయి ఈమే అని పోల్చుకోవటానికి నాకు ఎంతో సేపు పట్టలేదు.

"ఇదేమిటండీ?" అన్నాను.

"కాఫీ!" వంచుకున్న తల ఎత్తకుండానే సమాధానం చెప్పింది.

"ఇప్పు డెందుకండీ ..." అన్నాను తడబడుతూ.

"త్రాగటానికి ..." మళ్ళీ అదే రకమయిన సమాధానం.

"అబ్బే! మీ రెందుకు తెచ్చారని ..." అడిగాను.

"అమ్మ పనిలో ఉంది. నన్ను తీసుకుని వెళ్ళి మీకు ఇచ్చి రమ్మంది. మీరు కాస్త దారి ఇస్తే మీ టేబిలు మీద పెడతాను."

ఇంతవరకూ ఆమెను తలుపు దగ్గరే నిలబెట్టి మాట్లాడుతున్నానన్న సంగతి అప్పుడు నాకు జ్ఞాపకానికి వచ్చింది.

గాభరాగా పక్కకు తప్పుకుంటూ, "సారీ! లోపలికి రండి!" అంటూ ఆమెను ఆహ్వానించాను.

ఆమె చిన్నగా నవ్వుతూ కాఫీ కప్పు టేబిలు మీద ఉంచింది.

"ఈ వేళ నా పుట్టిన రోజు" అంది.

"వెరీ గుడ్! అలా చెప్పండి. మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే."

"థాంక్స్!" అంటూ వెనుతిరిగి వెళ్ళబోయింది.

"అరె! వెళ్ళిపోతున్నారేమిటి? అలా కూర్చోండి!" అన్నాను.

"అమ్మ మామిడికాయలు తరుగుతోంది. సాయం చేయాలి. కాఫీ తాగెయ్యండి. చల్లారిపోతుంది". మాటలు పూర్తయ్యే సరికి తలుపు దగ్గర ఉంది. నేను సమాధానం చెప్పుదామనుకునేసరికి గదిలోంచి వెళ్ళిపోయింది.

తలుపు దగ్గరగా వేసి లోపలికి వచ్చి కాఫీ తాగాను. అప్పటికే చల్లారిపోయింది. చాలాసేపటివరకూ ఆమెను గురించే ఆలోచిస్తూ ఉండిపోయాను.

కాఫీ ఇవ్వటానికి వచ్చి నన్ను శాసించి కాఫీ తాగించి నట్టు అనిపించింది. ఆ తరవాత ఖాళీ కప్పు తీసుకు వెళ్ళటానికి ఆమె వస్తుందేమో నని చాలా సేపు ఎదురు చూశాను.

ఇంతలో తలుపు దగ్గర శబ్దమయింది.

ఉలిక్కిపడి చూశాను.

తలుపు దగ్గర మస్తాను! నిలబడి నవ్వుతున్నాడు.

"ఏటి, సామీ, అలా ఉలిక్కిపడతన్నారు?"

"అబ్బే! ఏం లేదు!" అన్నాను.

"తానానికి నీళ్ళు తోడమంటారా?"

"అప్పుడే వద్దు. కాస్త ఎండ తగ్గనీ. ఇదిగో, ఈ కప్పు తీసుకెళ్ళి మీ అమ్మగారి కిచ్చెయ్యి" అంటూ కప్పు అందించాను.

వాడు ఆశ్చర్యంగా నా వంక చూస్తూ కప్పు అందుకున్నాడు. కాస్త స్వరం తగ్గించి, "శేషమ్మగారు మీకు కాఫీ ఇచ్చినారా?" అన్నాడు. శేషమ్మ గారు కాఫీ ఇవ్వటం ప్రపంచంలో ఎనిమిదో వింత అయినట్టు ముఖం పెట్టాడు.

"లేదు, లలితగా రిచ్చారు" అన్నాను.

"అదీ, అలా చెప్పండి!" అంటూ వాడి కేదో అర్థమయినట్లు ముఖం పెట్టి కప్పు పట్టుకొని వెళ్ళిపోయాడు.

తలుపు అవతలి నుండి ఏదో జ్ఞాపకం వచ్చినట్టు తల లోపలికి పెట్టి, "లలితమ్మగోరు శానా మంచోరు, బాబూ!" అన్నాడు మెల్లిగా. తరవాత తలుపు దగ్గరగా వేసి వెళ్ళిపోయాడు.

నేను ఆలోచనలో పడ్డాను.

మస్తాను వెళ్ళిపోతూ వెనక్కు వచ్చి 'లలిత చాలా మంచి' దని సిఫారసు చేయటంలో అర్థం అవగతం కాలేదు. 'ఇంతకీ కాఫీ లలిత తీసుకొచ్చిందా? లేక శేషమ్మ గారు ఇవ్వమని చెప్పారా?' మస్తాను మాటల్ని బట్టి శేషమ్మ గారు కాఫీ ఇచ్చే రకం కాదని తెలుస్తూంది. లేక లలిత పుట్టిన రోజు కదా అని పంపించా రేమో? ఎటూ తేల్చుకోలేకపోయాను.

ఆ మరుసటి దినంలో చాలా భాగం ఆఫీసులోనే సరిపోయింది. ఇదే నా మొదటి ఉద్యోగం అవటం వలన అంతా కొత్తగా ఉంది. డిప్లొమాలో చదివిన దానికీ, ఇక్కడి పనులకూ ఎక్కడా పొంతన కుదరడం లేదు. పనిలో ఎక్కువ శ్రద్ధ చూపితే తప్ప, తొందరగా నేర్చుకునే అవకాశం కూడా ఉన్నట్టు నాకు కనబడ లేదు. ప్లానులు గీయటం, మెజర్‌మెంటు బుక్కుల్లో ఎంట్రీలు నింపటం మొదలయినవి నేర్చుకోవటం — వీటితోనే సాయంకాలం వరకూ గడిచిపోయింది. ఆఫీసు నుండి గదికి వచ్చేసరికి ఆరుంపావు అయింది. ముఖం కడుక్కుందామని పెరట్లో నూతి వద్దకు వెళ్ళాను. ఆరిన బట్టలు తీసి మడతలు పెడుతూంది లలిత. నా ఉనికిని గమనించనట్టు తల వంచుకొని తన పని చేసుకుంటూంది.

ముఖం కడుక్కొని తువ్వాలుతో ఒత్తుకుంటూ, "నిన్న మీ రిచ్చిన కాఫీ చాలా బాగుంది" అన్నాను మెల్లగా.

లలిత నా కేసి చూసి, "అమ్మా! ..." అంటూ గట్టిగా పిలిచింది.

నేను కాస్త కంగారుపడ్డాను.

"చూడండి! ..." అంటూ ఏదో నచ్చ చెప్పబోయాను.

"ఏం, తల్లీ!" అంటూ శేషమ్మగారు వంటింట్లోంచి పెరట్లోకి వచ్చారు.

నా గుండెలు దడదడ కొట్టుకోవటం ప్రారంభించాయి.

"నువ్వు నిన్న కలిపిన కాఫీ చాలా బాగుందని మెచ్చుకుంటున్నారు కృష్ణమూర్తిగారు." శేషమ్మగారితో విషయం చెప్పి, నా వంక చూసి నవ్వుతూ అంది లలిత.

విశాల నేత్రాలు

చిత్రం—ఎమ్. శౌరిబాబు (చిన్నగంజాం)



"అమ్మ కాఫీ చాలా బాగా కలుపుతుందండీ."

నా గుండెలు కుదుటపడ్డాయి.

శేషమ్మగారు లలిత మాటలకు పొంగిపోయి నా వంక చూస్తూ "ఏదో, నాయనా, మావి పల్లెటూరి కాఫీలు" అన్నారు.

నేను ముఖానికి క్రీం రాసుకుంటూ పూసుకున్నాను.

"అబ్బే! అదేమిటండీ? నిన్న కాఫీ చాలా బాగుంది" అన్నాను. ఆవిడ ముఖం చాటంత చేసుకుని వంటింట్లోకి వెళ్ళిపోయారు.

లలిత కొంటెగా నా వంక చూస్తూ బట్టలు మడత పెడుతూంది.

ఆ సంభాషణ పొడిగించకుండా నా గదిలోనికి వచ్చేశాను.

మస్తాను చెప్పినట్లు జానకిరామయ్యగారు హోటల్లో వారిక లేని మనిషేమో కాని, లలిత మాత్రం కాదు. ఆమె నాలిక చాలా పదునయినది. కాని, అవసరం లేకుండా ఉపయోగించదని మాత్రం నాకు అర్థమయింది.

● ● ●

నుమారు నెల దినాలు గడిచిపోయాయి.

ఆఫీసు పని చాలా వరకూ నేర్చుకుని దానికి బాగా అలవాటు పడిపోయాను. మా సెక్షను పనులు చివరి దశకు రావటం వలన పగలూ, రాత్రీ ఫీల్డు లోనే గడిచిపోయేది.

కాంక్రీటు పని దగ్గర రాత్రి తెల్లవార్లూ ఉండటం, పగలు కొంతసేపు నిద్ర, పనులను గురించిన ప్రోగ్రెస్ రిపోర్టులు తయారు చేయటం, గుంటూరుకు డివిజన్ ఆఫీసు పనుల మీద తిరగటం — వీటి మధ్య పొత్తిగా తీరిక తగ్గిపోయింది. ఆరోగ్యం కూడా కొంత దెబ్బతింది. అయితే, ఉద్యోగంలో చేరి నెల దినాలే కావటం వలన సెలవు పెట్టి విరామం చేయలేకపోయాను.

ఈ నెల దినాల్లోనూ జానకిరామయ్యగారితో నా సాన్నిహిత్యం కొంతవరకు పెరిగింది. ఆఫీసుకు వెళ్ళేటప్పుడూ, వచ్చేటప్పుడూ పలకరించే వారు. సాగర్ నీళ్ళు వస్తే ఆ చుట్టుపక్కల పొలాలు భూములకు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరాలు అడిగి తెలుసుకునే వారు. రాత్రి వీధి వరండాలో పడుకున్నప్పుడు గడిచిన జీవితంలోని అయన అనుభవాలను గుర్తుకు తెచ్చుకుని నాకు తమాషాగా చెప్పేవారు.

రిటైరు కాక మునుపు ఆయన ఆ ఊరి స్కూల్లో ఉపాధ్యాయుడుగా పనిచేసే వారు. కొద్దిపాటి ఆస్తిపాస్తు లుండటం వలన, ఒక్కతే కూతురు కావటం వలన రిటైరయ్యాక కష్టపడకుండా వీధి వరండాలో పడక కుర్చీలో పడుకుని నాల్గు మూలు పక్కలు, అరుచుట్టలు త్రిండ కాలం గడుపు కొస్తున్నా రాయన.

అటు శేషమ్మగారు అద్దె పాతిక రూపాయలతోబాటు ఇంకో మూడు రూపాయలు కరెంటుకు అదనంగా చెల్లించాలని షరతు పెట్టి అదికూడా నా వద్దనుండి వసూలు చేశారు. మధ్య మధ్యలో ఆవిడ హోటల్ ప్రధానం మస్తాను మీద, జానకిరామయ్యగారి మీద పడటం చూస్తూనే ఉన్నాను. ఆదేం అదృష్టమో చెప్పలేను కాని, నా మీద ఆవిడ వాత్సల్యాన్నే చూపించే వారు. ఆవిడ వాగ్ధాటి నా మీద చూపించే అవకాశం వారికి నేను కలిగించలేదు.

ఆణిముత్యాలు

FREE! ప్రేమ స్వరూపియైన దేవుడు ఉచితం!

"దేవుడు ప్రేమస్వరూపి యని, నిష్పక్షపాతి యని అంటున్నారే, నిజముగా ఆయన అటువంటి వాడైతే లోకములో ఇంతమంది బీదవారు, వ్యాధిగ్రస్తులు ఎందుకున్నారు? ఆ దయామయుడైన దేవుడు ఈ మానవులలో కొంతమందిని ఎందుకు త్రాగుడు, మత్తుమందు, లైంగిక ఆనందములకు బానిసలుగా చేశాడు?" ఒక నాస్తికుడైన మంగలి మాదయ్య తనకు బోధ చేస్తున్న బోధకుని ప్రశ్నించాడు. బోధకుడు మాట్లాడకుండ మౌనంగ నడుస్తున్నాడు. అది ఒక మురికివాడ. లోకంలోని దారిద్ర్యానికి, కల్మషానికి ప్రతిరూపంగ ఉన్న ఆ స్థలంలో ఎక్కడ చూచినా పేదరికం వ్యాధులే కనిపిస్తున్నాయి. తమ బాధలను త్రాగుడుతో మరిచిపోతున్న దురదృష్టప్రజలు వారు.

అందులో ఒక వృద్ధుడు బోధకుని దృష్టిని ఆకర్షించాడు. వృద్ధుని కళ్ళు ఎర్రగ చింతనిప్పుల్లా గున్నాయి. ధరించిన మురికి గుడ్డలనుండి ఏదో దుర్వాసన వెలువడుతోంది. తలవెంట్రుకలకు తైల సంస్కారం లేదు. ఇష్టం వచ్చినట్లు జడలు కట్టి అడ్డదిడ్డంగ ఎదిగి పేలతో, మురికితో నిండి యుంది. గడ్డం అర్ధ ఇంచు పైగ ఎదిగి ఆ ముఖాన్ని మరీ భయంకరంగా మార్చి వేసింది. తప్పత్రాగి మత్తెక్కిపడి యున్న ఆ వ్యక్తిని చూచి బోధకుడు ప్రశ్నించాడు. "మాదయ్యా! జానెడు జుట్టు, బారెడు గడ్డం పెంచుకున్న ఈ వ్యక్తిని ఇలా ఉండనియ్యటం నీ మంగలి వృత్తికే తలవంపు. ఈ వ్యక్తి నీ పొరుగింటిలో నివసిస్తున్నా వాడి కెందుకు నీవు క్షౌరం చేయలేదు?" "వాడు నా దగ్గరకు రానప్పుడు నన్నేం చేయమంటారు? నా దగ్గరికి వచ్చియుంటే వాడి గడ్డం నున్నగ గొరిగి, తలను చక్కగ క్షౌరం చేసి వాడి స్వరూపాన్నే మార్చేవాడిని. వాడి దురవస్థకు నేను కారకుడను కాను" అన్నాడు మాదయ్య.

"ఆ దేవుడు చేస్తున్నదికూడా అదేనయ్యా మాదయ్యా" అన్నాడు బోధకుడు.

"ప్రయాసపడి భారము మోయుచున్న వారలారా! మీరు నా వద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును" అని ప్రభువు పిలుస్తుంటే, "మేము రాము" అని బదులు పలుకుతున్నాము. "నేడు జీవమును మేలును, మరణమును కీడును మీ ఎదుటనుంచి యున్నాను. నా మార్గమున నడిచి నా కట్టడలను అనుసరించినయెడల మీకు మేలు కలుగును. మీ దేవుడు మిమ్ము ఆశీర్వదించును" అని దేవుడు పలికితే "ఓరి దేవుడా నీ కట్టడులను మేమనుసరించము, నువ్వు ఆదేశించిన మార్గములో నడవము". ఇలా తిరుగుబాటు చేసి ఆ ప్రభువు పాదముల యొద్దకు రాని ప్రజలను ప్రభువు మాత్రము బలాత్కారము చేయగలడా? వెలుగులోకములోనికి వచ్చిన మనుష్యుల క్రియలు చెడ్డవైనందున వారు వెలుగును ప్రేమించక చీకటినే ప్రేమించిరి.

నశించిన దానిని రక్షించుటకు ప్రభువు ఈ లోకమునకు వచ్చాడు. పాపములో గొంతు దాక దిగి దిగబడినవాళ్ళను, పాపవ్యాధులకు లోనైన ప్రతి మానవునీ ఈ నాడు ఆ ప్రభువు తెరచిన బాహువులలోకి పిలుస్తున్నాడు. ఆ పిలుపుకు లోబడుచున్నారా?

—చదలవాడ చంద్రమతీ దేవి

ఉచితం ఉచితం ఉచితం

మా ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధన మీద ఉచిత సర్టిఫికేటు పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అంతమైన పుస్తకాలు కావాలన్నా ఒక కార్డు పై మీ అడ్రసు స్పష్టంగా వ్రాయండి. పోస్టు ఖర్చులు కూడా మావే.

JUL-1/Hope/A.M.G.

ఇదీ అడ్రసు:
ఎస్. జాన్ డేవిడ్
'విరీకణ'
పోస్టు బాక్సు నెం. 12
చిలకలూరిపేట,
(గుంటూరు జిల్లా)
(A.M.G.)

Gospel message inserted by Mr. S. John David, Post Box No. 12, Chilakaluripet through M/s. Hope Advertising & Public Relations, Swamy Street, Gandhinagar, Vijayawada-3.

నేను వారింట్లో దిగిన పది రోజుల్లోనే లలిత ఊరికి వెళ్లిపోయింది. రాజమండ్రిలోని వాళ్ల చిన్నాన్న గారింటికి వెళ్లిందని తెలుసుకున్నాను. ఎప్పుడయినా మాటి వద్దో, లేకపోతే మొక్కలకు నీళ్లు పోస్తున్నప్పుడో లలితను పలుకరించేవాణ్ణి. కాని, మా మధ్య పరిచయం ఆ పదిరోజుల్లోనూ పెద్దగా పెరగలేదు.

ఒక దినం డివిజన్ ఆఫీసు పని మీద గుంటూరు వెళుతుంటే ఆదిశేషమ్మగారు నా వద్దకు వచ్చారు.

"నాయనా! గుంటూరు వెళుతున్నావా?" అన్నారు.

"అవునండీ" అన్నాను.

"బాబూ! ఒక్క సాయం చేస్తావా?" అన్నారు.

"చెప్పండి."

"గుంటూరు నుండి మా అమ్మాయికి టెలిగ్రామ్ ఇచ్చి పెడుదూ? వెంటనే బయలుదేరి రమ్మని ఇవ్వాలి" అంటూ అయిదు రూపాయల నోటు, రాజమండ్రిలో లలిత ఉంటున్న చిరునామా నాకు అందించారు.

"తప్పకుండా ఇస్తాను" అంటూ వాటిని తీసుకున్నాను.

లలిత ఇక్కడి కొచ్చేస్తుందంటే నాకు ఆనందంగానే ఉంది.

"అమ్మాయికి పెళ్లివా రొస్తున్నారు" అంటూ నవ్విం దావిడ.

నవ్వుతూ ఉంటే ఆవిడ కళ్లు ముడుచుకుని మరీ చిన్న వయ్యాయి.

"ఈ సంగతి అందులో రాయకు సుమీ" అంటూ వెళ్లిపోయారు.

లలితకు పెళ్లివారు వస్తున్నారంటే మనసు నిండా నిర్వచించలేని అవ్యక్తమయిన దిగులు నిండిపోయింది. ఆమెతో నాకు నిజానికి ఎక్కువ సఖ్యత ఏర్పడలేదు. కాని, ఎందుకో లలితను పరాయి మగాడి పరసన ఊహించటానికి నాకు మనస్కొప్పలేదు. లలితను నేను అభిమానిస్తున్నా నన్న సంగతి మొదటి సారిగా ఆ వేళ నాకు అవగాహనకు వచ్చింది. ఈ అభిమానం ఏర్పడటానికి ప్రత్యేకమైన కారణాలు అంటూ ఏమీ నాకు కనిపించలేదు. కేవలం ఆమె అందాన్ని బట్టే అభిమానిస్తున్నా నేమో? వయసు విసిరిన మైకం కూడా కొంత వరకూ కారణం కావచ్చు. వీటన్నింటినీ ప్రేమ అనుకుంటే — లలితను నేను ప్రేమిస్తున్నానేమో కూడా.

శేషమ్మగారు వెళ్లిపోతూ, 'ఆ విషయం అందులో రాయకు సుమీ' అంటూ నాకు చేసిన హెచ్చరిక జ్ఞాపకానికి వచ్చింది. 'ఎందుకు రాయకూడదు చెప్మా?' అనుకున్నాను.

'బహుశః లలితకు వివాహం చేసుకోటం ఇష్టం లేదేమో? ఆమె ఎవరినయినా ప్రేమిస్తుందేమో? ఆ 'ఎవరో' నేనే ఎందుకు కాకూడదు? !'

ఏవేవో వెర్రి ఆలోచనలు మనసును ఆక్రమించుకున్నాయి. మా పది రోజుల పరిచయంలోనూ ఇద్దరం ప్రేమించుకోటానికి దారి తీసిన అలాంటి సంఘటనలు ఏమీ జరగకపోయినా, ఆమెపైన నా ఆకర్షణ బలపడి ఇటువంటి ఆలోచనల వైపు మనస్సును తరుముతున్న ట్లనిపించింది.

'రాజీయే ఆ సంబంధానికి లలిత ఒప్పుకోకుండా ఉంటే బాగుండును' అనుకున్నాను. ఇలా ఎందుకనుకున్నా నంటే — 'ఆ వచ్చేవాడికి లలిత నచ్చక పోవటమంటూ ఉండదు!' అంత ఆకర్షణ ఉంది ఆమెలో.

ఈ విషయం గురించి చాలా సేపు ఆర్చుకుంటూనే

లేచి, గది తలుపులకు తాళం బిగించి, గుంటూరు వెళ్లటానికి రోడ్డు మీదకు వచ్చాను.

బస్సుకోసం నిరీక్షిస్తూ నిలబడ్డాను. ఇంకా తొమ్మిది గంటలు కూడా కాలేదు. ఎండమాత్రం బాగా తీక్ష్ణమయిపోయింది. ఇంతలో గుంటూరు నుండి ఒంగోలు వైపు వెళ్లే బస్సు వచ్చి ఆగింది. అందులోంచి లలిత దిగింది. ఆమెను చూసిన వెంటనే పోల్చుకోలేక పోయాను. ముందుగా ఆమే చిరునవ్వుతో "బాగున్నారా?" అంటూ పలుకరించింది.

లలితలో ఈ కొద్ది దినాల్లో వచ్చిన మార్పుకి ఆశ్చర్య పోయాను. మనిషి కాస్త ఒళ్లు చేసినట్టనిపించింది. మధ్య పాపిట మార్చి కాస్త పక్కకు దువ్వింది. పక్కలకు జారిన జుత్తు చెవుల్ని కప్పేస్తున్నాయి. అల్లరిచేస్తూ కమ్ముకున్న కురుల మధ్య నుండి చెవుల కున్న ముత్యాల డ్రాప్స్ ఒదిగి ఒదిగి చూస్తున్నాయి. రాజమండ్రి వెళ్లాక ఫాషను మార్చింది కాబోలు, చీర బొడ్డు క్రిందకు కట్టింది. నిశ్చయంగా తేల్చి చెప్పలేని చాలా మార్పులు కనిపించాయి లలితలో.

"ఏమిటి? మరీ అంత వింతగా చూస్తున్నారు? నేను లలితను ..." మాటలు ఆపి మూతి సున్నాలా బిగించి చిత్రంగా నవ్వుతూంది.

నా ప్రవర్తనకు సిగ్గు పడ్డాను. "మీరు చాలా మారిపోయారు" అన్నాను.

"నేను మారిపోయానా! చాల్లెండి, ఎవరయినా వింటే నవ్వుతారు" అంది.

"మీ అమ్మగారు మీ రింకా రాలేదని గాభరా పడుతున్నారు. మీకు టెలిగ్రామ్ ఇమ్మన్నారు" అంటూ జేబులోని చిరునామా కాగితం తీసి చూపించాను.

"టెలిగ్రామ్ ఎందుకు?" గాభరాగా అడిగింది లలిత.

"అబ్బే! విశేషమేమీ లేదు లెండి. అనవసరంగా గాభరా పడకండి. ఆవిడకు మిమ్మల్ని చూడాలనిపించినట్లుంది. అంతే!" అన్నాను.

"సరే! నే వస్తాను" అంటూ సూట్‌కేసు కూలీ చేతికి అందించింది. వెళ్లిపోతున్న లలిత వంకే చూస్తూ గుంటూరు వైపు వెళుతున్న బస్సును చెయ్యెత్తి ఆపటం కూడా మరిచిపోయాను.

ఆ దినం పని పూర్తి అవక పోవటం వలన రాత్రికి గుంటూరులో ఆఫీసులోనే ఉండిపోయాను. మరునాటి దినం సిమెంటు తీసుకొని లారీల కెక్కించి నేను ముందుగా వచ్చేశాను. గోడౌను శుభ్రం చేయించి, లారీల్లోని సిమెంటు దింపించి, బస్తాలు పేర్పించి, తాళాలు వేసుకొని నా గదికి వచ్చేసరికి సాయంకాలం ఆరు గంటలు దాటిపోయింది. అప్పుడే చిన్నగా చీకటి కూడా పడుతూంది. గది తలుపులు తెరిచిన శబ్దానికి లలిత లోపలి నుండి వచ్చింది.

"కొంచెం మంచినీళ్లు ఇవ్వండి. ఈ దినం కూలాలతో [illegible]" అన్నాను.

"కూలాలతో [illegible] దేమిటి? ఇప్పుడే [illegible]" అంటూ లోపలికి వెళ్లింది.

గదిలోకి వెళ్లి [illegible] బడ్డాను.

కొద్ది సేపట్లో మంచినీళ్ల [illegible] లలిత వచ్చింది.

[illegible] "అలా కూర్చోండి" అంటూ [illegible].

[illegible]

తీసుకొని కుర్చీలో కూలబడింది.

"ఇంట్లో అలికిడి లేదు. అమ్మగారు లేరా?" అన్నాను, అంతకంటె సంభాషణ ఎలా ప్రారంభించాలో అర్థం కాక.

"లేదు. అమ్మ, నాన్నగారు కలిసి కరణం గారి ఇంటికి వెళ్లారు. వాళ్లింట్లో ఈ దినం నుండి పురాణ కాలక్షేపం మొదలవుతుందట" అని కొంతసేపు ఆగి, "తొమ్మిదయితే గాని రారు" అంది.

"ఏమయినా కబుర్లు చెప్పండి" అన్నాను.

దీపం కాంతిలో ఆమె చెవి కున్న ముత్యాల డ్రాప్స్ వింతగా మెరుస్తూంటే చూస్తున్నాను.

"కబుర్లు నాకేం తెలుస్తాయి! మగాళ్లు మీరే చెప్పాలి! ... అయినా, అల్మారా నిండా ఇన్ని పుస్తకాలు ఉంచుకొని కబుర్లెందుకు మీకు? హాయిగా చదువుకోక." పెద్ద ఆరిందాలా చెప్పింది లలిత.

"చదువుకోవటంలో ఉన్న ఆనందం వేరు; ఇలా కబుర్లు చెప్పుకోవటంలో ఉన్న ఆనందం వేరు ... మీరు పుస్తకాలు చదువుతారా?" అన్నాను.

"ఓ! పుస్తకాలుంటే నా కింకేం అక్కరలేదు."

"నాకు మీలాంటి స్నేహితులుంటే ఇంకేం అక్కరలేదు" అన్నాను. నా మాటలకు లలిత కిలకిలా నవ్వింది. ఇంతకు ముందు మల్లే ఆమె నా వద్ద ముక్తసరిగా ఉండటం లేదు.

"నాలాంటి స్నేహితులు మీకు ఎంత మంది ఉన్నారు?" నవ్వటం ఆపి కళ్లు చక్రాల్లా తిప్పుతూ అడిగింది.

ఈ ప్రశ్నకు కాస్త తికమకపడ్డ మాట వాస్తవం.

"పుస్తకాలయితే ఎన్నో ఉండాలి కాని, మీలాంటి స్నేహితులు ఒక్కళ్లయితే చాలరా? ఎంతో మంది ఉండాలేమిటి?" మాటలు ఆపి ఆమె ముఖంలోకి తదేకంగా చూశాను.

కిటికీలోంచి వీస్తున్న గాలికి ముంగురులు ఆమె ఫాల భాగం మీద అల్లరిగా గెంతులేస్తున్నాయి. కను పాపల్ని చలాకీగా కదిలిస్తూ పుస్తకంలోని కాగితాలు తిరగేస్తూంది.

ఆమె ఏం మాట్లాడక పోయేసరికి రెండు నిమిషాలు ఆగి అడిగాను: "ఎవరి పుస్తకాలంటే మీ కిష్టం?"

"కొంపదీసి నన్ను ఇంటర్వ్యూ చేస్తున్నారేమిటి?" అంది.

నాకు సమాధానం చెప్పటానికి అవకాశం చిక్కింది. "నే నెందుకు చేస్తాను? ఇంటర్వ్యూ చేసే పెద్ద మనిషి రేపో ఎల్లుండో వస్తున్నాడుగా?" అన్నాను.

లలిత తనకేమీ అర్థం కానట్లు అయోమయంగా నా వంక చూసింది.

"మిమ్మల్ని చూసుకోవటానికి పెళ్లి వారు వస్తున్నారట. మీ అమ్మగారు చెప్పారు." ఈ ముక్క చెప్పాక నాకు జ్ఞాపకానికి వచ్చింది, ఈ విషయం లలితకు తెలియనివ్వవద్దని సీతమ్మగారు చెప్పిన సంగతి.

తీరా నోరు జారాక, చేసేదేంలేక ఊరుకున్నాను. ఈ మాటలతో ఆమె ముఖం కందగడ్డలా మారిపోయింది.

"అమ్మ మీతో ఈ విషయం ఎప్పుడు చెప్పింది?"

"నిన్న. అందుకే మీకు టెలిగ్రామ్ ఇమ్మన్నారు."


"అయితే, మీ కీ విషయం తెలిసే నిన్న [illegible] చెప్పలే దన్న మాట." ఆమె పెదాలు కాస్త [illegible].

"రేపు [illegible]

[illegible] కాదు"

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL



**కలం స్నేహితులు (Regd.)**

స్త్రీ, పురుషులతో కలం స్నేహం చేయవచ్చును. ఉద్యోగ, ఆర్థిక, వివాహ, ఆరోగ్య విద్య, వ్యాపార స్నేహ సంబంధాలు పెంపొందించుకోవచ్చును. విదేశాలలో మిత్రులను సంపాదించేందుకు, ప్రాస్పెక్టస్‌కై 20 పైసల స్వంత చిరునామాగల కవరు వెంటనే పంపండి. ప్రెసిడెంటు:

ఆశాజ్యోతి కలంస్నేహితుల కలయిక బృందం,

36–108-ఎ, పేట, కర్నూలు (A.P.)

★ కలం స్నేహితులు ★

1000 మంది స్వదేశ, విదేశ నవ యువతీ, యువక కలం స్నేహితులతో — మనోల్లాసకరమైన ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించండి. అందరు మిత్రులు జవాబుల నిచ్చు హామీ కలదు. మీ అడ్రసు, వృత్తి, వయస్సు, హాబీల ప్రచురణ, ఏడాదిపాటు సభ్యత్వమునకై రూ. 4/— ఎమ్. ఓ. చేయండి. వేయి మంది పెన్‌ఫ్రెండ్స్ డైరెక్టరీలో మీ వివరాలు చేర్చి వెంటనే పంపెదము. తక్కువ చందాగల ఏకైక సౌహార్ద సంఘము.

తిలక్ కలం స్నేహితుల సంఘం,

పి. ఓ. నార్సింగి జిల్లా మెదక్. (ఏ.పి.)

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడునవి - ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

**లోధ్ర**

గర్భపోషణకు, సుఖప్రసవమునకు

**గర్భరక్షక**

నెవిళ్ళకు, మలబద్ధకమునకు

**మాదీఫల రసాయనం**

ప్రసవానంతరం బలమునకు క్షీరవృద్ధికి

**సౌభాగ్యశొంఠి**

68 సంవత్సరములకు పైగా ప్రసిద్ధిపొందిన ఔషధములు

**కేసరి కుటీరం ప్రైవేట్ లి.,**

మద్రాసు-14

విజెంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు, ఏజన్సీస్, విజయవాడ.

SWASTIK

అంటూ అబద్ధపు సంజాయిషీ ఇచ్చుకున్నాను.

ఆమె కొంతసేపు ఏమీ మాట్లాడలేదు. చేతిలో వున్న కార్డ్ని రాక్‌లో ఉంచింది.

పెళ్లి విషయం ఎత్తితో ఆమె ముఖం సిగ్గుతో ముడుచుకుంటుం దనుకున్నాను. అలాటి చిహ్నలేమీ ఆమె ముఖంలో కనబడలేదు సరికదా, కోపం అలుముకొని ముఖమంతా ఎర్రగా మారింది.

రెండు నిమిషాలు గడిచాక అన్నాను: "ఏం? వివాహం చేసుకోవటం మీకు ఇష్టం లేదా?" ఆమెకు తెలియని ఆమె స్వంత విషయాన్ని నేను చెప్పటం వలన, అప్పుడే ఆమె మీద ఏదో అధికారం నాకు వచ్చేసినట్టు అనుకొని, మరింత చొరవ తీసుకోగలిగాను.

"ఉండండి. కూర ముక్కలు కుంపటి మీద ఉన్నాయి. మాడిపోతా యేమో కలియబెట్టి వస్తాను" అంటూ గాభరాగా లేచి వెళ్లిపోయింది.

సమాధానాలు చెప్పటంలోనే కాదు, చెప్పకుండా తప్పించుకోవటంలో కూడా లలితకు తెలివితేటలున్నాయి. తువ్వాలు భుజం మీద వేసుకొని పెరట్లోకి వెళ్లి ముఖం కడుక్కుని వచ్చాను. బట్టలు మార్చుకొని లుంగీ కట్టుకొని కూర్చున్నాను.

ఇంట్లోంచి గిన్నెలు సర్దిన చప్పుడు వినిపిస్తూంది కాని, ఎంతకీ లలిత రావటంమాత్రం కనిపించలేదు. వరండా మీద మంచం వేసుకుని నడుం వాల్చాను. మేఘాల వెనక బరువుగా కదులుతున్న చంద్రుణ్ణీ, నీలాకాశంపైన తానడం చేసినట్టు మెరుస్తున్న చుక్కల్నీ చూస్తూ ఎంతసేపు గడిపానో తెలియదు.

దగ్గరలో మెల్లగా గాజుల చప్పుడు వినిపిస్తే గుమ్మం వైపు చూశాను.

లలిత. చీర మార్చుకొని శుభ్రమయిన తెల్ల చీర కట్టుకొని వచ్చింది. నేను పెరట్లోకి వెళ్లినప్పుడు చూసిన బొండు మల్లెలు ఇప్పుడు ఆమె వాల్జడలో నవ్వుతున్నాయి.

బొండుమల్లెలంటే నాకు ప్రాణం. ఈ విషయం లలిత కెలా తెలిసిందో? !

"బొండుమల్లెలంటే నా కెంతో ఇష్టం!" ఆకాశం వంక చూస్తూ స్వగతంలా అన్నాను.

"బొండుమల్లె లన్నా, బోసి పాపాయి నవ్వులన్నా ఎవరి కిష్టం ఉండదు?" సన్నగా నవ్వుతూ అంది లలిత.

క్షణంసేపు నేను మాట్లాడలేదు.

లలిత ఇందాకా వివాహం గురించి చెప్పకుండా దాటేసింది. ఇప్పుడు ఆమెను ఆ విషయం గురించి అడగాలి. ఎలా అడిగితే బాగుంటుందో ఆలోచిస్తూ మాటలు పేర్చుకుంటున్నాను.

లలిత గుమ్మం దగ్గరి నుండి వరండా చివరకు వచ్చి స్తంభానికి ఆనుకొని ఆకాశాన్ని చూస్తూ నిలబడింది. రివ్వున వీస్తున్న గాలికి పైట ఎగిరి పడుతూంది. ప్రాణం పోసుకున్న దేవతా ప్రతిమలా అనిపించింది ఆమె, నాకు ఆ క్షణంలో. అడుగుదా మనుకున్న విషయాన్ని మరిచి తన్మయత్వంతో ఆమె అందాన్ని చూస్తూ ఉండిపోయాను.

"మీరు బుచ్చిబాబు 'చివరకు మిగిలేది' చదివారా?" నిశ్శబ్దాన్ని భంగపరిచింది లలిత.

"చదివాను. ఒక మారు కాదు, చాలాసార్లు!"

"మీ కా నవల నచ్చిందా?"

"నచ్చకపోతే అన్నిసార్లెందుకు చదువుతాను?" ఎదురు ప్రశ్న వేశాను.

"అర్థమవక పోయినా చాలాసార్లు చదవచ్చుగా?" ఎగతాళిగా అంది.

"అర్థమవక పోవటానికి అది తెలుగే కదా? వేరే ఏ భాషా కాదుగా!" అన్నాను ఆఖరున 'గా' మీద ఆమె లాగే ఒత్తి పలుకుతూ.

"భాష వేరు, భావం వేరు!" అంది.

ఆమె తన వివాహం సంగతి చెప్పకుండా దాటెయ్యటానికి ఈ సంభాషణలోనికి దింపినట్టు నా కనిపించింది.

"పోనీలెండి. భాష, భావం-వీటి సంగతి నా కంతగా తెలియదు కాని, మీరు మాత్రం మీ పెళ్లి సంగతి చెప్పకుండా దాటేశారు" అన్నాను విసురుగా.

"అందులో దాటెయ్యడానికి ఏముంది?" అంటూ ఇంకా ఏదో చెప్పబోతూంది.

అంతలో గేటు తీసిన చప్పుడయింది.

జానకి రామయ్యగారు, శేషమ్మగారు పురాణం నుండి వచ్చేశారు. శేషమ్మగారు బిగ్గరగా భర్తతో ఏదో మాట్లాడుతూ లోనికి వస్తున్నారు. ఆవిడ నడుస్తూంటే కడియాలు భారంగా మూలుగుతున్నాయి.

నేను మౌనంగా కళ్లు మూసుకుని నిద్ర నటిస్తూ ఉండిపోయాను.

"ఇంత ఆలస్యం అయిందేం, అమ్మా?" లలిత అడుగుతూంది.

"అయ్యో, తల్లీ! ఈ రోజు ముందుగానే వచ్చేశాం. రేపటి నుండీ తొమ్మిదింటివరకూ చెబుతారట. కృష్ణమూర్తి గారు అప్పుడే నిద్రపోయారే!" అంటూ లోనికి వెళ్లిపోయారు శేషమ్మ గారు.

ముసలాయన ఏదో అంటున్నారు. కాని, లోనికి వెళ్లిపోవటం వలన వాళ్ల మాటలు నాకు ఇక సరిగా వినబడలేదు.

వీధి తలుపు గడియ పెట్టిన చప్పుడు వినిపించాక మెల్లగా కనులు తెరిచాను.

బహుశః లలిత నాతో ఏదో చెప్పాలనే వచ్చి ఉంటుంది. సరిగా ఆమె చెప్పే వేళకు తల్లితండ్రులు రావటం వలన ఆ అవకాశం కాస్తా జారిపోయింది.

రేపు సాయంకాలం ఏదో విధంగా లలితతో మాటలు కలిపి ఆమెకు వివాహ మంటే ఇష్టం ఉందో, లేదో తెలుసుకోవాలి. లలితలో అందానికీ, తెలివి తేటలకూ లోటు లేదు. చలాకీగా కబుర్లు చెపుతుంది. అన్నింటికీ మించి అందమయిన మన సుంది.

అయితే, నేనంటే ఇష్టమో, కాదో ఎలా తెలుసుకోవటం? సూటిగా ప్రశ్నిస్తే, లలిత సమాధానం చెప్పదు. అనవసరంగా కంగారుపడితే ఆమె తప్పుగా అర్థం చేసుకునే అవకాశం కూడా ఉంది. ఇంకా కొంత స్నేహం బలపడిన తరవాత ఈ విషయం కదిపితే మంచిదేమో ననిపించింది.

కాని, ఈ లోగా ఆ చూడటానికి వచ్చేవాడు కాస్తా లలితను తన్నుకుపోతే? రాబోయే పెళ్లి కొడుకు నా ఊహాల మధ్య రావణాసురుడిలా కనుపించాడు. ఎటూ నిర్ణయించుకోలేక పోయాను. చాలాసేపు ఆలోచనల మధ్య సతమత మయ్యాక నిద్ర పట్టింది.

* * *

ఉదయం స్నానం ముగించుకుని నూతి దగ్గరి నుంచి

వస్తున్నాను. నూతి నుండి నా గదికి రావాలంటే ఇంట్లోంచి కాకుండా పక్క సందులోంచి దారి ఉంది. లలిత ఉండే గది కిటికీ ఆ సందు వైపే ఉంది. కాని, ఇన్ని రోజుల్లోనూ ఒకటి రెండు మార్లు తప్ప ఆ కిటికీ తలుపులు ఎప్పుడూ తెరిచి ఉండటం నేను గమనించ లేదు. అదీ కాక నేను స్నానానికి వెళ్లేటప్పుడు మూసి ఉన్న కిటికీ ఇప్పుడు తెరిచి ఉంది. సరిగ్గా కిటికీవద్దకు వచ్చేసరికి — "ఇదిగో ... మిమ్మల్నే" అంటూ మెల్లగా లలిత కంఠం వినిపించింది.

పక్కకు చూశాను.

ఏదో రహస్యం చెప్పబోతూన్న దానికి మల్లే కిటికీ వద్ద నిలబడి ఉంది లలిత. భుజం మీద తువ్వాలు సర్దుకుంటూ 'ఏమి' టన్నట్లు ఆమె వంక చూశాను.

"సాయంకాలం ఎక్కడికీ వెళ్లకండి. మీతో కొంచెం మాట్లాడాలి!" మెల్లగా అంది. ఆమె మాటల్నిండా అభ్యర్థన.

'అలాగే' నన్నట్లు తల ఊపి గబగబా అడుగు లేసుకుంటూ గదిలోకి వచ్చేశాను.

'లలిత నాతో ఏం మాట్లాడ దలుచుకుంది చెప్మా?' ఆలోచనకు ఈ విషయం అందకపోయినా మనసు మాత్రం ఆనందంతో గంతులేస్తూంది.

సాయంకాలం ఎలాగయినా ఆమెతో మాట్లాడా లనుకున్నాను. హుషారుగా బట్టలు వేసుకుని ఆఫీసుకు బయలుదేరాను.

ఆఫీసులో ఆ వేళటి పనంతా మూడు గంటలకే ముగించుకున్నాను. బయలుదేరి రూముకు వచ్చేద్దా మనుకునే సమయానికి ఆఫీసు ప్యూను కళ్యాణ సుందరం వచ్చాడు.

"ఏమిటోయ్?" అన్నాను హుషారుగా.

"మిమ్మల్ని అయ్యగారు రమ్మంటున్నారు" అన్నాడు.

ఎ. ఇ. గారి గదిలోకి వెళ్లాను.

"చూడండి! మేజర్ కెనాల్ లోని సైఫన్ వర్కు పూర్తయిందిగా? ఇవిగో, చెక్ మెజరు మెంట్సు—ఈ పుస్తకంలో ఉన్నాయి. ఇవి అర్జెంటుగా 'ఎమ్. బుక్.'లో ఎక్కించి బిల్లు తయారు చేయండి" అన్నారు నన్ను చూస్తూనే.

నా ఉత్సాహం కాస్త నీరుకారిపోయింది. ఎంత తొందరగా చేసినా అది మూడు గంటల పని. వీళ్ళు నములుతూ నిలబడ్డాను.

ఎ. ఇ. గారు నాటకంలో తన డైలాగు ముగిసినట్లు మళ్లీ ఫైళ్లలో తల దూర్చారు.

"ఇప్పుడే చెయ్యాలా, సార్?" అన్నాను చివరకు తెగించి.

"ఇప్పుడే చెయ్యాలండీ. ఆ కాంట్రాక్టరు మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారికి దగ్గర బంధువు. బిల్లు మీద సంతకాలు చేయించుకోవటానికి డివిజను ఆఫీసులో కూర్చున్నాడట. వెంటనే బిల్లు తయారు చేసి పంపించమని ఇ. ఇ. గారు కబురు పంపారు. మీరు తొందరగా రాస్తే నేను సంతకాలు చేస్తాను." సంతకాలు చేయటం ఏదో పెద్ద వీరోచిత కార్యంలా చెప్పా డాయన. "అది పూర్తయి పోతే గుంటూరు పట్టుకెళ్లి మీ రే డివిజన్ ఆఫీసులో ఇచ్చి రావాలి. మీకోసం ఇ. ఇ. గారు ఎదురుచూస్తూ ఉంటారు" అంటూ మళ్లీ ఫైళ్ల మధ్యలో తల దూర్చా డాయన.

నాకు మతిపోయినట్లయింది. బిల్లు పూర్తిచేసి


[దంతవైద్యులు అంటున్నారు]

**నియమానుసారం రోజూ పళ్లు ఇగుళ్లు తోముకుంటే, ఇగుళ్ల బాధలను దంతక్షయాన్ని అరికట్టుతుంది.**

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచుంటే ఒక వ్యక్తి అయాచితంగా అంటున్నాడు.

"నా ప్రియమైన [illegible] చేయబడిన మీ ఫోర్‌హాన్స్ పేస్టును [illegible] తెచ్చి నందుకు మీకు కృతజ్ఞుడను. [illegible] నేను 5 సంవత్సరాలుగా పైగా వాడుచున్నాను. [illegible] బొంబాయి పట్టణ మందలి [illegible] ఫోర్‌హాన్స్‌ను [illegible]"

([illegible]) ఎమ్.ఎ. [illegible], బొంబాయి ([illegible] మేనర్స్ అండ్ కం. లి. వారి ఏ ఉత్తరంతో [illegible])

"మీ పళ్ల మరియు ఇగుళ్ల గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే ఉచిత చిన్న పుస్తకము కోసం 20 పైసల తపాలా బిళ్లలను, మేనర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031 బొంబాయి-1 కు పంపండి. 11 భాషలలో లభించుచున్నది.

[illegible] ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హాన్స్ [illegible] టూత్‌బ్రష్‌ను [illegible] ఉపయోగించండి... [illegible] మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!




**ఫోర్‌హాన్స్** దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

1044-102 Tel. R.



అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక



# వినికిడి సమస్యా



మీ వినికిడి ఎందుకు తగ్గిపోయినదీ, మీ సమస్యను పరిష్కరించేందుకు ఏమి చెయ్యవలసినదీ మీరు అవశ్యం తెలుసుకోవాలి.

మీకు సహాయపడేందుకు మా హియరింగ్ ఎయిడ్ కన్సల్టెంట్ త్వరలో మీ ప్రాంతానికి రాగలరు. మీరు ఆయనను సంప్రతించి, మీ చెవుడు యొక్క రకాన్ని, గాఢతను బట్టి అమర్చుకొనదగిన శాస్త్రీయమైన వినికిడి సాధనం కొరకు ఉచిత పరీక్ష పొందగలందులకు, ఆయన పర్యటన కార్యక్రమం తెలుసుకునేందుకు మాకు వ్రాయండి, లేదా మీకు వచ్చే దినపత్రికను చూస్తూండండి.

**హియరింగ్ ఎయిడ్ సెంటర్** 13/2, శివజ్ఞానం రోడ్డు, పాండి బజార్, త్యాగరాయనగర్, మద్రాసు-17.

**హియరింగ్ ఎయిడ్ సెంటర్** రాక్సీ సినిమాకు ఎదురుగ, బాక్సు 3677, బొంబాయి-4.

ఆర్సి - ఆటికన్ హియరింగ్ ఎయిడ్స్ యొక్క ఏకైక డిస్ట్రిబ్యూటర్లు

**"Hearing Happiness Despite Deafness"**

అను పుస్తకంయొక్క ఉచిత కాపీ కొరకు వ్రాయండి.



గుంటూరు తీసుకెళ్ళి ఇచ్చి వచ్చేసరికి రాత్రి పదవు తుంది. అయినా, తప్పే దేముంది?

"అలాగే, సార్!" అంటూ నీరసంగా ఆయన గది లోంచి బయటపడ్డాను. మనసు నిలవని పని చేయటం వలన రఫ్ బిల్లు అంతా తప్పుల తడికలా తయా రయింది. వాటిని దిద్ది బుక్కులో ఎక్కించి సంతకాలు పెట్టించేసరికి సాయంకాలం ఆరున్నర అయిపోయింది. ఆదరాబాదరాగా పుస్తకాలు పట్టుకొని గుంటూరు బయలుదేరాను.

గుంటూరులో నా పని ముగించుకుని తిరిగి వచ్చే సరికి రాత్రి పన్నెండున్నర అయిపోయింది. బట్టలు మార్చుకొని నైట్ బల్బు వెలిగించాను. పక్క మీద వాలినా నిద్రమాత్రం రావటం లేదు. 'లలిత ఒక వేళ నాకోసం ఇంకా ఎదురుచూస్తూందేమో! ?' ఈ ఆలో చన వచ్చాక అసలు కన్ను మూత పడలేదు. మెల్లగా గదిలోంచి బయటకు వచ్చాను. బయట వెన్నెల పలచగా ఉంది. వరండా మెట్లు దిగి సందువైపు నడిచాను.

లలిత గది కిటికీలోంచి దీపం వెలుగు సందు గోడ మీద పడుతూంది. నాకు ఆత్రత హెచ్చింది. మెల్లగా శబ్దం కాకుండా కిటికీ వద్దకు నడిచాను. కిటికీ తలుపులు బార్లా తెరిచే ఉన్నాయి. లోపల పెద్ద దీపం వెలుగు తూంది. గుండెల మీద ఏదో పుస్తకం పెట్టుకుని నిశ్చింతగా నిద్రపోతూంది లలిత.

'లలితను నిద్ర లేపితే? !' ఆ ఆలోచన నాకే భయం కలిగించింది. 'కొంపదీసి నన్ను దొంగ అనుకొని అరిస్తే?' అంతా రసాభాస అవుతుంది. అయినా, అవసరం ఏమిటి. నా బెట్టు నే నెందుకు వదులు కోవాలి?

మెల్లగా వెనక్కు వచ్చేశాను.

సందు మొదలు నుండి వరండా వైపు తిరుగుతూ ఉంటే గేటు తెరిచిన చప్పుడు వినిపించింది. అటు చూశాను.

మస్తాను లోనికి వస్తున్నాడు.

"ఇంత రాత్రేళ తెలిగేసి ఉన్నారేమిటి, సామీ?" అన్నాడు.

"అబ్బే, ఏం లేదు. ఇప్పుడే గుంటూరు నుండి వచ్చాను. ముఖం, కాళ్ళు కడుక్కుందామని నూతి దగ్గరకు బయలుదేరాను. తీరా టార్చి లైటు మరిచి పోయాను, అందుకని వెనక్కు వచ్చాను" అన్నాను తడబడుతూ.

"పేటకి పోయి నాగేశ్వరరావు సినిమా చూసొస్తున్నా, సామీ! శానా బాగుందదిలే! ... నేను పోయి నీళ్ళు తోడుకొస్తాగాని మీరు ఉండండి!" అంటూ సందు వైపు వెళ్ళాడు.

కొద్ది సేపట్లోనే నీళ్ళు తోడి పట్టుకొచ్చాడు.

"లలితమ్మగారు ఇంకా మేలుకునగానే ఉండారే! ఇప్పుడే లైటు ఆర్పి పడుకుంటున్నారు!" అని నా వైపు చూసి నవ్వాడు.

నేను విస్తుపోయాను.

మస్తాను మాటలకు బహుశః లలితకు మెలకువ వచ్చి ఉంటుంది. పెద్ద లైటు ఉండిపోయిందని ఆర్పెయ్యటానికి లేచి ఉంటుంది. అది చూసి మస్తాను ఇంతసేపూ లలిత మెలుకువగా ఉందనే అనుకుం టున్నాడు. పైగా నేను సందు వైపు నుండి వస్తూం డగా చూశాడు. మస్తాను ఏమని ఊహించుకుం టున్నాడో? మౌనంగా ముఖం కడుక్కుని గదిలోకి వెళ్ళిపోయాను.

•

మరునాడు ఉదయం మెలుకువ వచ్చే సరికి చాలా ఆలస్యం అయింది. పళ్ళు తోముకుంటూ ఉంటే కంట్రాక్టరు కనకయ్య వచ్చాడు. ఈ రోజు ఆతని బ్రిడ్జి పన్కు ఉంది. ఆ సంగతి కనకయ్య వచ్చేవరకూ నాకు జ్ఞాపకమే లేదు. "తొందరగా బట్టలు వేసుకుని తయారవండి, సార్! నేను వెళ్ళి ఎ. ఇ. గారిని తీసు కొస్తాను" అంటూ జీపు డ్రైవ్ చేసుకుని వెళ్ళి పోయాడు.

ఆదరాబాదరాగా ముఖం కడుక్కుని బట్టలు వేసు కుని తయారయ్యాను. మస్తాను ఫ్లాస్కులో కాఫీ పోయించుకొని వచ్చాడు. కాఫీ తాగుతూంటే జీపు వచ్చింది. హడావుడిగా జీపులో ఎక్కాను.

బ్రిడ్జికి సగం 'లే అవుటు' గీసి సున్నం పోయించి తవ్వటానికి సిద్ధం చేసేసరికి మధ్యాహ్నం పన్నెండు గంట లయింది. కనకయ్య జీపుమీదే మాకు భోజనాలు వచ్చేశాయి. ఎ. ఇ. గారు సుష్టుగా భోజనం కానిచ్చి చింత చెట్టు క్రింద జీపు సీటు తలగడలా అమర్చుకొని నడుం వాల్చారు. ఆయన స్థితి చూస్తే సాయంకాలం వరకూ అక్కడ నుండి బయలుదేరే సూచనలేమీ నాకు కనిపించలేదు.

"ఏం సార్, మనం బయలుదేరుదామా?" అన్నాను.

"రెండో సగం కూడా కొలతలు వేసి సున్నం పోయించేద్దాం. ముందుగా మట్టి పని అయిపోతే మళ్లీ కాంక్రీటు పోసే వరకూ మనం ఇక్కడికి రావలసిన పని ఉండదు" అన్నారు.

రెండో సగం కూడా కొలతలు కొలిచేసరికి సాయం కాలం ఆరు దాటిపోయింది.

"భోజనం చేసి రూముకు వెళ్ళండి, సార్!" అంటూ కనకయ్య నన్ను జీపులో తీసుకొచ్చి ఊర్లో దించాడు. జీపు దిగేసరికి ఒళ్ళంతా నొప్పులు ప్రారంభ మయ్యాయి. తల భారంగా ఉంది. భోజనం చేయా లనిపించ లేదు. కాఫీ తాగి రూముకు వచ్చేశాను.

వరండా మీద మంచం వాలు కొని పడుకున్నాను.



ఫోటో: కుమార్ • కృష్ణస్వామి (తెనాలి)

కొద్దిసేపట్లో లోపలి నుండి ఆదిశేషమ్మ గారి కంఠస్వరం బిగ్గరగా వినిపించింది. "నెత్తిమీదికి ఇరవై ఏళ్లు వస్తున్నా, ఇంకా పెళ్లి వద్దంటావేమిటే? నీ ఈడు వాళ్లందరూ నిక్షేపంలా కాపరం చేసుకుంటూ గంపెడు పిల్లల్ని కన్నారు. ఈ కాస్త శుభమూ జరిపించేస్తే మా నెత్తి మీద భారం కూడా తగ్గుతుంది. ఇలా ఎంతకాలం మొరడులా కూర్చుంటావు?"

"నాకు అప్పుడే పెళ్లి చేసుకోవాలని లేదు. నీ కంత భారంగా ఉంటే చెప్పు, ఇంట్లోంచి వెళ్లిపోయి ఏదైనా ఉద్యోగం చేసుకొని బ్రతుకుతాను." లలిత కంఠం చిన్నగా వినిపించింది.

"బాగుంది, తల్లీ! మనకు ఇహ అదొక్కటే తక్కువ. కాలేజీకి పంపి చదువు చెప్పించినందుకు ఇక నువ్వుల్ని ఉద్యోగాలు చేసి నువ్వు పోషించాలి. అయినా, నిన్ను అని ఏం లాభం? మీ నాన్న గారిని అనాలి ..."

ఆదిశేషమ్మ గారు చిందులు తొక్కుతున్నారు.

లలిత కంఠం మళ్లీ వినిపించలేదు.

శేషమ్మగారు మాత్రం ఉండి ఉడిగి ఏదో సణుగుతూనే ఉన్నారు. కొద్ది నిమిషాలకే నాకు నిద్ర పట్టేసింది.

*

మరునాడు దినం మధ్యాహ్నం భోజనం చేసి వచ్చి వర్క్ ప్రోగ్రెస్ రిపోర్టులు తయారు చేస్తున్నాను. రోజురోజుకూ పని ఒత్తిడి పెరిగిపోవడం వలన విశ్రాంతి దొరకడం కష్టమయిపోతున్నది. అదీకాక, మా సబ్-డివిజన్‌కు కొత్తగా కట్టబోయే ఆఫీసు బిల్డింగు పని కూడా నాకే తగిలింది. బిల్డింగు ప్లానులు, ఎస్టిమేట్లు—ఇవన్నీ టేబిలుమీద ఫైళ్ల ఎత్తుని పెంచుతున్నాయి.

వ్రాతపని ఆపి బద్ధకంగా పడక కుర్చీలో పడుం వాల్చాను. కిటికీలోనుండి వేడిగాలి లోనికి వస్తోంది. కిటికీ అవతల మునగచెట్టు మీద రెండు కాకులు తెగ గోల చేస్తున్నాయి.

ఇంతలో మెల్లగా తలుపులు తెరిచిన శబ్దం అయింది. అటువైపు చూశాను. తలుపు అవతల లలిత!

"లోపలకు రండి!" అన్నాను.

తలుపులు దగ్గరగా వేసి లోపలికి వచ్చి మంచం మీద కూర్చుంది, లేత నీలం రంగు వాయిల్ చీర, పింక్ కలరు జాకెట్టు, పైట జారిపోకుండా కాబోలు భుజం మీద చిన్న పిన్ను పెట్టింది. ఎంత తెలివి తక్కువ చీర అయినా అంత అందమయిన వక్షాన్ని వదిలి జారిపోతుందా? ఎప్పుడో ఉదయం వేసుకున్న జడ కాబోలు, ముంగురులన్నీ చెదిరి ఉన్నాయి.

"మీరు నాకు ఒక సహాయం చేయాలి." ఆత్రంగా నా ముఖంలోకి చూస్తూ అడిగింది లలిత.

"చెప్పండి. తప్పకుండా చేస్తాను" అంటూ హామీ ఇచ్చాను.

"మొన్నటి నుండి ఈ విషయం మీతో చెపుదామనుకుంటున్నాను. కాని, మీరు ఏ అర్ధరాత్రికో రూముకు రావటం వలన అవకాశం చిక్కటం లేదు..."

"అవును. ఈ మధ్య పని విపరీతంగా పెరిగిపోయింది. అందువలన ఖాళీ దొరకటం లేదు. ఆ సాయంకాలం మీరు నన్ను గదిలో ఉండమన్నారు. కాని, కుదరలేదు!" సంజాయిషీ చెప్పుకున్నాను.

తరవాత కొంతసేపు నిశ్శబ్దం మా మధ్య చోటు చేసుకుంది.

"మీరు నన్ను ప్రేమించాలి!" [illegible] కంఠం చీల్చింది.

ఉలిక్కిపడ్డాను. తల ఎత్తి నా[illegible] చూశాను.

ఆమె కనుపాపల నిండా స్వచ్ఛత.

ముఖం నిండా నిశ్చలత.

"ఏమిటి?" కాస్త తడబడ్డాను.

మనసులోని మధురమయిన ఊహలన్నీ నిజాలై కనులముందు నర్తిస్తే కలిగినప్పటి ఆనందం, ఉత్సాహం నన్ను కొంతసేపు సమాధానం చెప్పనీయకుండా అడ్డుపడ్డాయి.

నేను మాట్లాడకుండా కొంతసేపు ఉండిపోయే సరికి మళ్లీ లలితే అంది: "నాకు ఇప్పుడు ఒక అవసరం వచ్చి పడింది. నన్ను చూసుకోవటానికి ఎల్లుండి పెళ్లివారు వస్తున్నారని మీకు తెలుసుగా? ఎలాగయినా ఆ సంబంధం ఖాయం చేసి అమ్మ నాకు పెళ్లి చేసేద్దామని చూస్తోంది." మాటలు ఆపి దీర్ఘంగా ఊపిరి పీల్చుకుంది.

నేను మూగవాడిలా లలిత చెప్పింది వింటూ ఆమె అందం వైపే కన్నార్పకుండా చూస్తూ ఉండిపోయాను. మాట్లాడదామనుకుంటే పదాలే కరువయ్యాయి.

"కాని, నాకీ సంబంధం ఇష్టం లేదు. అది తప్పించాలంటే మీరు నన్ను ప్రేమిస్తున్నట్టు ఆ నాన్నే ఆయనతో చెప్పాలి. ఈ విషయం ఇంకెవరికీ తెలియనీయకండి! ఈ సాయం మీరు చేస్తారని నాకు నమ్మకం ఉంది."

లలిత ధైర్యానికి నాకు మతి పోతూంది.

నేను ఎలాగూ సహాయం చేస్తాను. ఈ సంగతి లలిత సులువుగానే ఊహించగలదు.

'ఈ సాయం మీరు చేస్తారని నాకు నమ్మకం ఉంది' అంటూ ఆఖరి మాటలతో నన్ను కట్టి పడేసింది.

నా మెదడు చకచకా పనిచేయటం ప్రారంభించింది. ఈ సహాయం లలితకు చేయటానికే నిశ్చయించుకున్నాను. ఎందుకంటే, ఆమె వ్యక్తిగత విషయాలతో కొంత దగ్గరకు వచ్చాను కనక, ఆమెకు ఈ సహాయం చేస్తున్నాను కనక, ఆమెపై కొంతవరకూ అధికారం చెలాయించే హక్కు నేను పొందుతాను.

నా అభిప్రాయాన్ని ఆమెకు తెలియజేయటానికి ఈ సహాయం నా బాటను కొంతవరకు సుగమం చేస్తుంది.

"మీకు తప్పకుండా సహాయం చేస్తాను. మీ రీ విషయంలో ధైర్యంగా ఉండండి." కురుక్షేత్ర సంగ్రామ సమయంలో అర్జునుడికి ధైర్యం చెపుతున్న శ్రీకృష్ణునికి మల్లే చాలా నిశ్చలంగా చెప్పాను.

"మీరు చేస్తారని నాకు తెలుసు. మరి, నేను వెళ్లొస్తాను. అమ్మ నిద్ర లేస్తుందేమో?" అంటూ లేచి తలుపులు తెరుచుకుని వెళ్ళిపోయింది.

నేను పడక కుర్చీలో వెనక్కు వాలి ఆలోచిస్తూ ఉండిపోయాను.

* * *

లలితను చూడటానికి వచ్చినాయన పేరు ప్రసాద రావు. మనిషి అందంగానే ఉన్నాడు. మరీ అంత పొడుగరి కాకపోయినా తీవిగా ఉన్నాడు. నుదుటి మీద అంగుళం మేర కాలిన మచ్చ మాత్రం అతని అందాన్ని కొంత వరకూ తగ్గించివేసింది.

పెళ్ళి చూపులకు ఆయ నొక్కడే వచ్చాడు. ఆయ నకు కాఫీ టిఫిన్లు ఇవ్వటానికి శేషమ్మగారికి నేను సహాయం చేశాను.

ప్రసాదరావు విశాఖపట్నంలో అమెరికన్ కంపెనీలో పని చేస్తున్నాడట. సుమారు తొమ్మిది వందల వరకూ జీతం వస్తుందిట. "పైన ఏమాత్రం దొరుకుతుంది, నాయనా?" అని శేషమ్మగా రడిగిన ప్రశ్నకు సమాధానంగా చిరునవ్వు నవ్వి, "మాది ప్రైవేటు కంపెనీ, గవర్నమెంటు కంపెనీ కాదండీ!" అన్నాడు.

జానకిరామయ్యగారు ఏవో ప్రశ్నలు వేయబోయారు కాని, అన్నిటికీ ఆదిశేషమ్మగారు అడ్డు పడుతూనే ఉన్నారు. కొంతసేపయ్యాక శేషమ్మగారు ఇంట్లోకి వెళ్ళి లలితను తీసుకొచ్చారు.

చిలకాకు పచ్చ రంగు పట్టు చీరలో ధగధగా మెరిసి పోతూంది లలిత. మెడలో పలకసర్లు, చంద్రహారం జిగజిగలాడుతున్నాయి. జుట్టు నొక్కి దువ్వి జడనిండా కనకాంబరాలు పెట్టుకుంది. ఈ అలంకరణ లలిత అందాన్ని కొంతవరకూ మింగేసినట్టు అనిపించింది నాకు. బహుశః శేషమ్మగారు బలవంతంచేసి నగలన్నీ ఆమె మెడలో దిగేసి ఉంటారు.

లలిత మెల్లగా గదిలోకి వచ్చింది. సోఫా పక్కనుండి వస్తూ కాలు జారి తూలి పడబోయి నన్ను పట్టుకుని నిల దొక్కుకుంది. అనుకోకుండా నేను రెండు చేతులతో ఆమె భుజాలు పట్టుకున్నాను. "ఏమిటిది?" అన్నాను ఆత్రంగా.

"అబ్బే, ఏం లేదు కాలు జారింది" అని నుతారంగా అడుగులు వేస్తూ గది మధ్యలో వేసిన తివాసీ మీద కూర్చుంది.

ప్రసాదరావు ఏవో ఒకటి రెండు ప్రశ్నలు ఆమెను అడిగాడు.

మెల్లగా వాటికి సమాధానం చెప్పింది లలిత. అయితే, లలితకు అడ్డు పడుతూ ప్రతి దానికీ వివరణ ఇస్తూ శేషమ్మగారే సమాధానాలు చెప్పారని అనటం న్యాయం! శేషమ్మ గారి వాగ్ధోరణి ప్రసాదరావుకి నచ్చి నట్టు లేదు. ఆవిడ మాట్లాడుతూ ఉంటే చికాకు పడుతూ విన్నాడేమోనని నా అనుమానం. మొత్తం మీద పెళ్ళి చూపుల తతంగం పూర్తయింది. ప్రసాదరావు లలితను ఎక్కువగా ప్రశ్నించక పోయినా, వచ్చినప్పటి నుండీ వెళ్ళేవరకూ లలిత అందాన్ని త్రాగేస్తున్నట్టు చూశాడని నా కనిపించింది.

అతడు బయలుదేరుతూ, "ఇంకో వారం దినాల్లో మా నాన్నగారి చేత ఉత్తరం వ్రాయిస్తాను" అన్నాడు.

"పదండి! స్టాండు వరకూ నేనూ వస్తాను" అంటూ ప్రసాదరావును దిగవిడిచే నెపంతో నేనూ అతనితో బయలుదేరాను.

ఇల్లు దాటి రోడ్డు మలుపు తిరిగాం. ఇద్దరం మౌనంగానే నడుస్తున్నాం. నేను చెప్పవలసిన విషయం ఎలా ఆరంభించాలో తెలియక తికమక పడుతున్నాను.

### తిరుగుడు

ప్రతి యువకునిలో కాస్తంత ముసలితనం ఉండడం మంచిది. అలాగే ప్రతి ముసలివానిలోనూ కాస్తంత యువ శక్తి ఉండడం అవసరం. ఈ సూత్రం పాటించిన యువకుడు తప్పుచేయడు; వయో వృద్ధుడు దిగులుతో క్రుంగిపోడు.

—సిసిరో

ఆఖరికి గొంతు పెగుల్చుకొని, "మీ కో విషయం చెప్పాలి" అన్నాను.

ప్రసాదరావు జేబులోంచి సిగరెట్టు పెట్టె తీసి నాకు ఆఫర్ చేశాడు.

"థాంక్స్. అలవాటు లేదు!" అన్నాను.

"అదృష్టవంతులు!" అంటూ త నొకటి తీసి ముట్టించాడు. పొగగట్టిగా పీల్చి వదులుతూ, "చెప్పండి" అన్నాడు.

నేను కొంతసేపు మాట్లాడలేదు.

"మీ కీ విషయం ఎలా చెప్పాలో అర్థం కావటం లేదు." నసుగుతూ అన్నాను.

"ఎలాటి విషయమైనా ఫరవాలేదు, చెప్పండి. వినటానికి సిద్ధంగా ఉన్నాను" అంటూ అభయ మిచ్చాడు.

నేను ఇంకా మాటలకోసం తడుముకుంటున్నాను.

అంతలో ప్రసాదరావు గంభీరంగా అన్నాడు: "మీరు లలితను ప్రేమిస్తున్నారు! అవునా?"

నా పక్కనే బాంబు పేలినట్లయింది!

ప్రసాదరావు దేవాంతకుడు. ఆవలించకుండానే 'మీకు ఇన్ని పేగు లున్నాయి, సార్!' అని చెప్పెయ్యగల సమర్థుడు.

నాకు మతి పోయిన ట్టయింది. కాని, నేను అతని తెలివితేటలకు జోహా రనదలచలేదు.

"అబ్బే, అదేం కాదు!" అన్నాను తడబాటుతో.

నేను వేసుకున్న పథకమంతా తల్లక్రిందులయి పోతున్నట్లు అనిపించింది.

'లలిత నన్ను కోరిందేమిటి? ఆఖరికి నేను చేస్తున్న దేమిటి?'

"మరి, మీరు చెప్పదలుచుకున్న విషయ మేమిటి?" సూటిగా నా కళ్ళలోకి చూస్తూ ప్రశ్నించాడు ప్రసాద రావు.

"అవును, ఏమిటి?"

నేను చెప్పదలుచుకున్న విషయాన్నే ప్రసాదరావు సూచిస్తే అంగీకరించలేకపోయాను. అదే విషయాన్ని ఇప్పుడు నేను చెబితే అతడు నన్నొక శ్రైరి వాజమ్మగా జమకట్టే అవకాశం లేకపోలేదు. అయినా, ఏం చేయటం?

"నేను లలితను ప్రేమిస్తున్నానని ఎలా అనుకు న్నారు?" అన్నాను గొంతు పెగుల్చుకుంటూ.

ప్రసాదరావు గట్టిగా నవ్వేశాడు.

నా అప్రయోజకత్వాన్ని ఎత్తి చూపిస్తున్నట్టుంది ఆ నవ్వు.

"వెరీ సింపుల్, మాస్టారూ! అంత అందమయిన అమ్మాయిని పక్క గదిలో పెట్టుకుని ప్రేమించకుండా ఎవడయినా ఉండిపోతే వా డొట్టి ఫూల్ అన్న మాట! మీరు ప్రేమిస్తున్న అమ్మాయి జోలికి నేను రావటం న్యాయం కాదు. మీకే ఆ ఛాన్సు వదిలేస్తున్నాను. గ్రంథం జాగ్రత్తగా నడిపించండి" అన్నాడు సిగరెట్టు పారేస్తూ.

ప్రసాదరావు నా మీద తిరుగులేని దెబ్బ కొట్టాడు!

ఈ లోకంలో నేనూ, జానకిరామయ్య గారూ తప్ప అందరూ తెలివిగా మాట్లాడే వాళ్ళలాగే కనిపించారు.

రెండు నిమిషాలలో బస్సు స్టాండు చేరుకున్నాం.

"రండి, కోకోకోలా తాగుదాం" అంటూ పక్కనున్న కిళ్ళీ షాపుకు తీసుకు వెళ్ళాను. సగం త్రాగుతూ ఉంటే గుంటూరు వెళ్ళే బస్సు వచ్చేసింది. ప్రసాదరావు ఎక్కేశాడు. కిటికీ వద్ద కూర్చుని బస్సు కదులుతూ ఉంటే — "విష్ యూ గుడ్ లక్, మాస్టారూ!" అంటూ చెయ్యి ఊపాడు. నేనూ చెయ్యి ఊపుతూ రెండు నిమిషాలు అలాగే నిలబడిపోయాను. బస్సు ఊరు చివరి మలుపు తిరిగి కనుమరుగై పోయింది. కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి వచ్చేశాను.

ఆ సాయంకాలం అంతా గదిలోనే ఉన్నాను. ఏదో సమయంలో లలిత నా గదికి వస్తుందేమోనని ఎదురు చూశాను. ఒకటి రెండు సార్లు ఒంటరిగా వీధి వరండా లోకి వచ్చినా, నేను పలుకరించబోయేసరికి లోపలికి వెళ్ళి పోయింది. ఎంత విచిత్రంగా ఉంటారీ ఆడవాళ్ళు! అనిపించింది. లలిత మీద కోపం వచ్చిన మాట కూడా వాస్తవం.

* * *

మరునాడు ఉదయం మా సబ్–డివిజను ఆఫీసు కోసం కొత్తగా కట్టబోయే బిల్డింగు వివరాలు కొన్ని తీసుకురావటానికి గుంటూరు డివిజన్ ఆఫీసుకు వెళ్ళాను. మధ్యాహ్నానికి పని ముగించుకొని, మాటినీ చూసి సాయంకాలం తిరిగి వచ్చాను.

లలిత వీధి వరండాలో కూర్చుని జాజి పూలు మాల కడుతూంది. మధ్య మధ్యలో చేమంతి ఆకులు వేసి

నేస్తమ అందంగా, అతి వేగంగా కదిలిస్తూ పూలకూ, దారానికీ అంతులేని తీయని అనుబంధం కల్పిస్తోంది!

"రండి, మీకోసమే చూస్తున్నాను." మెట్లు ఎక్కుతూ ఉంటే, మాల కట్టడం ఆపి నా వంక చూస్తూ అంది లలిత.

"ఏం? మళ్లీ నా అవసరం ఏదైనా వచ్చి పడిందా?" కాస్త కటువుగానే అన్నాను.

మూతి బిగించి నా ముఖంలోకి చూసింది. తరవాత బిగ్గరగా నవ్వేసింది.

"మీకు కోపం కూడా వస్తుందే!" అంటూ మళ్లీ మాల కట్టడం ఆరంభించింది.

మాట్లాడకుండా రూము తలుపు తీసి లోనికి వెళ్లిపోయాను. చేతిలోని ఫైళ్ళు టేబిలు మీద గిరాటేసి, కాలికున్న బూట్లు విప్పి పడేశాను. తువ్వాలు తీసుకొని ముఖం తుడుచుకుంటూ బయటకు వచ్చాను.

బయట సన్నగా చీకట్లు ముసురుకుంటున్నాయి. ఋషి పక్షులు గుంపులు గుంపులుగా గూళ్లకి తిరిగి వెళ్లిపోతున్నాయి. గాలి వేడి తగ్గి కాస్త చల్లబడుతూంది.

"మంచినీళ్లు కావాలా?" రెండు చేతుల్నీ వెనక్కి పెట్టి తలలో మతారంగా పాయదీసి జాజిపూల మాలను తురుముకుంటూ అడిగింది.

"థాంక్స్! వద్దులెండి." కాస్త బెట్టుగానే ఉన్నాను.

లలిత మెల్లగా నా వద్దకు వచ్చింది.

జాజిపూల పరిమళం నన్ను ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరి చేసింది.

"బాగా అలిసిపోయినట్లున్నారు. కాస్త నెస్‌కెఫే కలిపి తీసుకురానా?" ఆమె గొంతు నిండా అందమయిన మార్దవం. సూటిగా ఆమె కళ్లలోకి చూశాను. కళ్లనిండా ఆర్ద్రత.

"ఒక్క క్షణంలో తీసుకొస్తాను. కూర్చోండి!" అంటూ నా సమాధానానికి ఎదురుచూడకుండా లోనికి వెళ్లిపోయింది.

తువ్వాలు భుజం మీద వేసుకుని మెట్లు దిగి ఎదుటి ఆవరణలోకి వచ్చాను. గాబులోని నీళ్లతో ముఖం కడుక్కుంటున్నాను. ఇంతలో వచ్చి గడ్డి మోపు ఎత్తుకుని మస్తాను వచ్చాడు. "ఉదయం నుండీ కనబడలేదేం, సామీ?" అన్నాడు.

"గుంటూరు వెళ్లాను."

"మీ రింటికి వచ్చినాక ఓ సారి ఆఫీసుకు రమ్మని మీ అయ్యగారు కళ్యాణ మందిరం చేత కబురంపారు" అన్నాడు.

"అలాగే, వెళతానులే" అంటూ ముఖం తుడుచుకొని వరండా మీద కొచ్చి స్తంభానికి ఆనుకొని పై మెట్టు మీద కూలబడ్డాను.

గడ్డిమోపు తీసుకుని పెరట్లోకి వెళ్లిపోయాడు మస్తాను.

చీకటి బాగా ముసురుకుంది.

వరండాలో లైటు వెలిగితే తల ఎత్తి చూశాను.

లలిత కాఫీ కప్పుతో నిలబడి ఉంది.

"ఇదిగో, తీసుకోండి" అంటూ అందించింది.

"థాంక్స్!" అంటూ కాఫీ కప్పు అందుకొని, "లైటార్పెయ్య కూడదూ?" అన్నాను.

"ఏం? ఎందుకు?" లలిత అడిగింది.

"కళ్ళు మంటలుగా ఉన్నాయి. లైటు ఆర్పితే కాస్త చల్లగా ఉంటుందేమోనని!"

లలిత లైటు ఆర్పి వచ్చి మెట్లకు ఆవలి చివరన వరండా మీద కూర్చుంది. కాఫీ తాగటం ముగించి కప్పు పక్కన పెట్టాను.

రెండు క్షణాల తరవాత లలిత అంది: "మీరు మాటిమాటికీ నాకు థాంక్స్ చెప్పటం ఏమీ బాగా లేదు..."

"ఏం? ఎందుకని? అవతలి వాళ్ల నుండి సహాయం పొందాక మాటమాత్రంగా నయినా కృతజ్ఞత తెలియజేయటం కనీసధర్మం అనుకుంటాను" అన్నాను.

"అయితే, ఒక వెయ్యి థాంక్స్ మూట కట్టి ఇవ్వండి. కావలసినప్పుడల్లా ఒక్కొక్కటివాడుకుంటూఉంటాను." నవ్వుతూ అంది.

సమాధానంగా నే నేం మాట్లాడలేదు.

"నిన్న మీరు నాకు చేసిన సాయం ఏ నాటికీ మరిచిపోలేను. సాయంకాలం మీతో మాట్లాడలేదని మీకు నా మీద కోపం వచ్చింది కదూ?" నేనేం మాట్లాడక పోయేసరికి ఆమే అంది.

"నా కెందుకు కోపం? అయినా, జరిగిన విషయం మీతో చెప్పాలని ప్రయత్నించాను కాని, కుదరలేదు." సీరియస్‌గా అన్నాను.

"అమ్మ మనమీద అనవసరంగా అనుమాన పడుతుందని తప్పించుకు తిరిగాను. అయినా, మీరు ఆ కార్యాన్ని నెరవేర్చ గలరని నాకు నమ్మకం ఉంది."

లలిత తన వాక్చాతుర్యంతో నన్ను ఆక్రమించేసుకుంటూంది. ఆమెను ఇక మెట్లు ఎక్కించి పైకి వెళ్లనివ్వకూడదనుకున్నాను. అందుకే చిన్న అబద్ధం ఆడాను.

"లలితా! నిన్న జరిగిం దేమిటో తెలుసా?"

"ఏమిటి?" లలిత మామూలుగానే అడిగింది. ఆమె గొంతులో నే నాశించిన ఆతృత ధ్వనించలేదు.

"ప్రసాదరావు మిమ్మల్ని ఎలా గయినా పెళ్లాడదలుచుకున్నారు. నే నేం చెప్పినా ఆయన నమ్మలేదు."

లలిత సన్నగా నవ్వింది. ఒక క్షణం పోయాక అంది: "మీకు అబద్ధాలు ఆడటం చేతకాదు."

"అవును! ... చేతకాదు! అందుకే నిజం చెబుతున్నాను." కాస్త కఠినంగానే అన్నాను.

"కృష్ణా! ..." కొత్త రకమయిన ఈ సంబోధన లలిత నోటి ద్వారా వినడం ఇదే ప్రథమం.

"కృష్ణా! మీరు చెబుతున్నది పచ్చి అబద్ధం. ప్రసాదరావు నన్ను చేసుకోరు!"

"అలా అని మీరు ఎందు కనుకుంటున్నారు?" అడిగాను.

"నిన్న నేను గదిలోకి వస్తూ తూలి పడబోతే మీరు గట్టిగా పట్టుకున్నారు — గుర్తుందా?"

"అవును. పొరపాటున పడబోతే పట్టుకున్నాను."

"అప్పుడు ప్రసాదరావు కళ్లల్లో ఈర్ష్యను స్పష్టంగా చూడగలిగాను" అంది.


"మరి ఎక్కువగా ఆలోచిస్తున్నావు నువ్వు!" అన్నాను.

"నిజానికి నేను కాలు జారి పడలేదు." కొంటెగా అంది.

"మరి?" ఆశ్చర్యంగా అడిగాను.

"కావాలనే పడ్డాను. నేను కావాలని పడినట్లు ప్రసాదరావు కూడా అర్థం చేసుకున్నాడు. అదీ కాక నేను ఉన్నంత సేపూ మీవైపే చూస్తూ ఉండిపోయాను. మీరు గమనించలేదేమో కాని, ప్రసాదరావు

తెలుగు ఆంగ్ల భాషా బోధిని




3 మాసములలో తెలుగు తెలిసినవారు ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషు చదువనూ, వ్రాయనూ, మాట్లాడనూ అతి సులభంగా నేర్చుకొనవచ్చును. వెల: పోస్టు ఖర్చుతో సహా రు. 6–50.

తెలుగు హిందీ బోధిని: రు. 4-50.

కుట్టుపని వ్యబోధిని (పటములతో): రు. 5–00.

KASTHURI AGENCY (A),
No. 34, P.K.G. Street, 1st Lane, Madras-1

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు - 600017.



మ్రాతలూ-టూపులు మార్చి ఈ సంగతి గమనిస్తూనే ఉన్నారు. ఆయన కన్నుల్లో మీ మీద మెదిలిన ఈర్ష్యని సులువుగా చదవగలిగాను. మన దేశంలోని ఏ సగటు యువకుడి కయినా అంతకంటె ఎక్కువ సంస్కారం ఊహించలేను. అందుకే — మీరు చెప్పిన వెంటనే ఆయన నమ్ముతాడని చెపుతున్నాను." మాట్లాడటం ఆపింది లలిత.


ఫ్రెంచి భాష

పోస్టు ద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు. ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకొనండి. వివరములకు, అడ్మిషన్ ఫారముకు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.

Prinoipal,
IMPERIAL INSTITUTES (A.F.W.)
Doriwalan, DELHI-5.

"శరీరాన్ని అమ్ముకొన్నా మనసువాదే! మగాడికి ఆడది ఎంత అంత అవసరమో - స్త్రీకి మగవాడు అంత అవసరం. భార్యలాగే నాకూ అందరి సుఖ దుఃఖాల్లో భాగం వుంది. మగతనం మృగత్వం కాకూడదు" — అత్తయ్య

ఆరహాస్యం - పంచరంగుల ఆఫ్‌సెట్ ముఖచిత్రంలో అంబడి పూడి కొత్త నవల

కిలాడీ అత్తయ్య... లో చదవండి

వెల: రూపాయి యాభై పైసలు

మీ ఊళ్ళో న్యూస్ ఏజంటునడగండి

జలజ ప్రచురణలు - విజయనగరం-3.

మూత్రము తరచుగా విసర్జిస్తున్నారా?

(Sal Sal Bool)

"యూరిటోన్ బిళ్ళలు" ప్రాచీన కాలం నుండి ప్రఖ్యాతిచెందిన యూనాని వైద్యవిధానంలో అపూర్వమైన వనమూలికలు, ఓషధులతోను, కషాయములతోను శాస్త్రీయంగా తయారైన బిళ్ళలు — ఈ వ్యాధిని నిర్మూలించగలవు.

"యూరిటోన్" పాదుసైనది. నిరపాయమైనది. సులభంగా తీసుకోవచ్చును. ప్రత్యేక ఆహార నియమాలు లేవు. సామాన్య ఆరోగ్యం కలవారుకూడా ఈ మందులో కీర్తినిచ్చే గుణము గలదు గాన, వాడవచ్చును. వివరముల క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము.

ధర: 40 బిళ్ళలుగల సీసా రు. 10 మాత్రమే. ప్యాకింగ్ అండ్ పోస్టేజి రు. 2 లు అదనం. ఒకేదఫా 2 లేక అంతకు ఎక్కువ సీసాలకు ఆర్డరు పంపు వారికి పోస్టేజి ఉచితం.

BARRYS (HER BAL) LABORATORIES
(P.M) G.P.O. BOX NO. 107, Calcutta


ఊపిరాడని గదిలో బంధించినట్లుంది నా పరిస్థితి.

లలిత తెలివితేటలకు ఆశ్చర్యపోయాను.

"చిన్నయ్యగారూ ..." అన్న పిలుపు విని గేటు వైపు చూశాను.

ఆఫీసు ప్యూను కళ్యాణసుందరం.

"లోపలికి రా" అన్నాను.

లలిత లేచి లోపలికి వెళ్ళిపోయింది.

"పెద్దయ్యగారు మిమ్మల్ని రమ్మంటున్నారు, సార్, ఇందాక ఒక పర్యాయం వచ్చాను ... మస్తాను మీకు కబురు చెప్పలేదూ?" అన్నాడు.

"ఇప్పుడే గుంటూరు నుండి వచ్చాను. అయిదు నిమిషాలు రెస్టు తీసుకొని వద్దామనుకుంటున్నాను. ఊఁ! ఏమిటి హడావుడి?" అన్నాను.

"మధ్యాహ్నం సిమెంటు స్టాకు వచ్చింది. గోడౌను తాళాలు మీ దగ్గర ఉండిపోయినాయటగా?"

అప్పుడు గుర్తు వచ్చింది తాళాలు నా వద్ద ఉండిపోయినట్లు. గుంటూరు వెళ్ళేటప్పుడు ఎ. ఇ. గారికి ఇచ్చి వెళదామనుకుంటూనే మరిచిపోయాను.

"వస్తున్నాను, పద" అంటూ లేచి రూములోకి వెళ్ళి చెప్పులు తొడుక్కుని బయటకు వచ్చాను.

రూముకు తాళం వేసి ఆఫీసుకు బయలు దేరాను.

• • •

వారం దినాలు గడిచిపోయాయి.

ఒక దినం రాత్రి జానకిరామయ్యగారు అన్నారు: "ఆ కుర్రాడి తండ్రి దగ్గరి నుండి ఉత్తరం వచ్చిందండోయ్!"

"ఏమని?" ఆత్రంగా అడిగాను.

"కుర్రాడికి పిల్ల నచ్చిందట." జానకిరామయ్యగారు మాట్లాడ్డం ఆపి దీర్ఘంగా నిట్టూర్చారు.

"ఆఁ!" అన్నాను ఆశ్చర్యంగా.

"అదేమిటి, అలా ఆశ్చర్యపడుతున్నావు?" అన్నారు.

నేను చేసిన తప్పుకి మనసులోనే నొచ్చుకున్నాను.

"అబ్బే! ఏదో ఆలోచిస్తున్నాను. వెరీ గుడ్! పిల్ల నచ్చిం దన్న మాట! ముహూర్తం సంగతి రాశారా?"

"కుర్రాడికి పిల్ల నచ్చినంతలో సరిపోయిందా! వాళ్ళడిగే కట్నం మనం ఇచ్చుకోవద్దూ? పాతిక వేలు కావాలిట. . ." మాటలు ఆపి ఊపిరి పీల్చుకుని, "అంత డబ్బు మనం ఎక్కడినుంచి తేగలం? — ఇక ఈ సంబంధం వీగిపోయినట్టే!" అన్నారు.

ఆయన కంఠం నిండా ఆవేదన ధ్వనించింది.

నాకు మాత్రం మనసులో పెద్ద దిగులు తీరినట్లయింది. అయితే, నా కొక సమస్య మాత్రం మిగిలిపోయింది. లలిత ప్రేమ విషయంలో విష్ యూ గుడ్‌లక్ అంటూ నన్ను ప్రోత్సహించిన ప్రసాదరావు పిల్ల నచ్చిందని ఎలా వ్రాయించాడో మాత్రం అర్థం కాలేదు.

ఏది ఏమైనా, సంబంధం తప్పిపోయిందన్న విషయం నా కెక్కువ ఆనందాన్ని మిగిల్చింది.

ఆ మరునాడు ఆఫీసులో ఉండగా నాన్నగారి దగ్గరి నుండి ఒక కవరు వచ్చింది. నాన్నగారి ఉత్తరంతోపాటు ఒక 'ఎపాయింటుమెంటు ఆర్డరు'— ఇంతకుముందు వెళ్ళిన రైల్వే ఇంటర్వ్యూ తాలూకు ఫలితం అది. పాట్నా సెక్షన్‌లో ఉద్యోగం వచ్చింది. పది రోజుల్లోగా వచ్చి చేరిపొమ్మని ఉంది.

జీతం ఎక్కువ, మంచి ఉద్యోగం, నా ఉద్దేశం వ్రాయమని నాన్నగారు వ్రాశారు.

ఈ ఉద్యోగానికి రాజీనామా చేసి పాట్నా వెళ్ళి చేరిపోవటానికే నిశ్చయం చేసుకున్నాను. అదే ఉద్దేశ్యం వెంటనే ఇంటికి వ్రాసిపడేశాను.

రాజీనామా ఉత్తరం వ్రాసి ఎ. ఇ. గారికి ఇచ్చాను.

తొందరగా రిలీవ్ కావటం కోసం ఆ దినమే దాన్ని గుంటూరు తీసుకువెళ్ళి సర్కిల్ ఆఫీసులో ఇచ్చాను.

ఆ రాత్రికి గుంటూరులో ఉండిపోయి, మరుసటి దినం నా పని ముగించుకుని తిరిగి వచ్చాను.

గదిలో ఉన్న ఫైళ్ళు, ఇతర ఆఫీసు సామాన్లు ఎ. ఇ. గారికి పంపేశాను. నా పని పూర్తి అయ్యేసరికి నాలు గయింది. ఇక రెండు మూడు దినాల్లో నాకు రిలీవరు వస్తాడు. వచ్చిన వెంటనే నేను బయలుదేరి పాట్నా వెళ్ళిపోవాలి.

ఈ రాత్రి ఎలాగయినా నా మనసులోని మాటను లలితకు చెప్పెయ్యాలనుకున్నాను. ఆమె వివాహానికి అంగీకరిస్తే ఆ విషయం ఇంటికి తెలియజేయటానికి నిశ్చయించుకున్నాను. సామాన్లు సర్దుతూ ఉంటే, మస్తాను వచ్చి గుమ్మం దగ్గర నిలబడ్డాడు. "ఏంటి, సామీ, అన్నీ చక్కబెడుతున్నారు? కేంపు వెళ్తారా?" అన్నాడు.

"లేదోయ్. రైల్వేలో ఉద్యోగం వచ్చింది. వెళ్ళిపోతున్నాను."

"ఏంది? ఇక్కడ ఉద్యోగం మానేస్తావా?" అన్నాడు ఆశ్చర్యంగా.

అవు నన్నట్టు తల ఊపాను.

"అదేమిటి, సామీ! అంత పని చేస్తావు!" అన్నాడు.

నేను వెళ్ళిపోవటం వాడి కంత నచ్చినట్టు లేదు.

"ఏం? నేను వెళ్ళద్దా? చెప్పు" అన్నాను నవ్వుతూ.

"నేను వద్దంటే మానేస్తారేటి? లలితమ్మగారు చెపితే మానేస్తారు కాని. . ."

మస్తాను వైపు చూశాను.

వాడి కళ్ళలో నిశ్చలత. చదవలేని భావాలు.

"ఏం? లలిత చెపితే ఎందుకు మానేస్తాను?" అన్నాను.

"అదేమో? నా కట్టా అనిపించింది. అంతే!" అంటూ వెళ్ళిపోయాడు.

నేను ఉద్యోగం మానేసిన సంగతి నేరుగా వెళ్ళి ఆదిశేషమ్మగారితో చెప్పినట్టున్నాడు, ఆవిడ చేస్తున్న పని ఆపి చేతిలో గరిటతో సహా చక్కా వచ్చింది.

"అదేమిటి, బాబూ! ఉద్యోగం మానేసి వెళ్ళిపోతున్నావా?" అంది.

అవునన్నట్లు తల పంకించాను. వివరాలన్నీ చెప్పాను. నేను వెళ్ళిపోతున్నందుకు ఆవి డెంతో బాధపడింది.

"లలిత ఇంట్లో లేదూ?" అన్నాను చొరవగా.

"లేదు, నాయనా, నిన్న మధ్యాహ్నం రాజమండ్రి వెళ్ళింది. మళ్ళీ మూడు దినాల్లో వస్తుంది. కాలేజీలో ఏవో సర్టిఫికేట్లు ఉండిపోయాయని, అవి తెచ్చుకోవటం కోసం వెళ్ళింది."

నా గుండెల్లో రాయి పడింది.

నేను రెండు మూడు దినాల్లో వెళ్ళిపోవాలి.

ఈలోగా లలిత వస్తుందో, రాదో?

అయినా, నేను చేయగలిగిందేమీ లేదు.

నేను వెళ్ళిపోతున్నానని నాతో పనిచేసే ఇతర సూపర్‌వైజర్లు, ఎ. ఇ. గారు కలిసి నాకు ఒక చిన్న ఫేర్‌వెల్ పార్టీ ఏరేంజ్ చేశారు ఆ మరునాడు,

సాయంకాలం ఆఫీసుముందున్న ఖాళీస్థలంలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ బిస్కెట్లు, కాఫీలు ఆరగించాం. నేను మంచి ఉద్యోగంలోకి వెళుతున్నందుకు అందరూ అభినందించారు.

ఆ రాత్రి జానకిరామయ్యగారితో చాలా సేపు మా ఇంటి వ్యవహారాలు, సంగతులు చెప్పాను. నా ఆర్థిక స్థితిగతుల గురించి ఆయనతో మాట్లాడ్డం ఇదే మొదటిసారి. లలిత ఎడల నా కున్న అభిమానాన్ని కూడా పరోక్షంగా మాటల్లో చెప్పాలని యత్నించాను.

రెండు దినాల తరవాత నాకు రిలీవరు వచ్చారు. ఆయనకు ఛార్జి అప్పజెప్పి ఆ రాత్రికే ప్రయాణం పెట్టుకున్నాను. పెట్టె, బెడ్డింగు సర్దుకున్నాను. మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటిముందు రిక్షా ఆగింది. అందులోంచి సూట్‌కేసుతో లలిత దిగింది.

నా సంతోషానికి అవధుల్లేవు. అప్రయత్నంగా వీథి వరండాలోని కొచ్చాను.

రిక్షా దిగి ఇంట్లోకి వస్తూ నా గదివంక చూసి ఆగిపోయింది.

పెట్టె, బెడ్డింగు కనబడిన ట్లున్నాయి, "సామాన్లు సర్దారు. ఏదైనా కాంపు వెళ్తున్నారా?" అంది.

"లేదు. ఉద్యోగానికి రిజైను చేశాను. ఇక్కడినుండి వెళ్ళిపోతున్నాను." లలిత నా మాటలు నమ్మలేనట్లు రెండు క్షణాలు నా కనుల్లోకి చూసింది.

"నిజంగా?" అంది తరవాత, కళ్ళు చక్రాల్లా తిప్పుతూ.

"నాకు అబద్ధాలు ఆడటం చేతకాదని నువ్వే చెప్పావుగా" అన్నాను.

లలిత గలగలా నవ్వేసింది.

"లలితా! నే నీ రాత్రి తొమ్మిది గంటలకు వెళ్ళిపోతున్నాను. సాయంకాలం నీతో కొంచెం మాట్లాడాలి" అన్నాను.

"అలాగే" అంది కనురెప్పలు దించుకుంటూ.

"ఎక్కడ కలుద్దాం?" మెల్లగా అడిగాను.

ఈ మధ్య ఆదిశేషమ్మ దంపతులు పురాణానికి వెళ్ళటం లేదు. అందువలన ఇంటి దగ్గర ఎక్కువ సేపు మాట్లాడుకోవటం కుదరదు.

"చెన్నకేశవ స్వామి ఆలయం ఉందిగా ఊరవతల? సాయంకాలం అక్కడికి వస్తాను" అంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

నేను గదిలోకి వచ్చి లలితతో మాట్లాడే విషయం గురించి పథకం వేసుకుంటూ ఉండిపోయాను. ఈ రాత్రి నేను విజయవాడ నుండి పాట్నాకు బయలుదేరాలి. పాట్నాలో నాకు తెలిసిన మిత్రుడొకడున్నాడు. అతనికి నేను వస్తున్నట్లు అప్పుడే టెలిగ్రామ్‌కూడా ఇచ్చాను. అతడు నన్ను రిసీవ్ చేసుకునేందుకు స్టేషనుకు వస్తాడు. కాబట్టి ఈ రాత్రికే బయలుదేరక తప్పదు. నేను వెళ్ళేలోగా లలితకు నే నంటే ఇష్టమో, లేదో తేల్చుకుంటే తరవాత మిగిలిన విషయాలు నిర్ణయించుకోవచ్చు.

* * *

సాయంకాలం బాగా సన్నబడిపోయింది.

చెన్నకేశవస్వామి ఆలయ మంటపంలో కూర్చుని లలిత రాకకు ఎదురు చూస్తున్నాను.

"బాబూ!" బొంగురు గొంతు విని తల వెనక్కు తిప్పి చూశాను.

ఆలయ పూజారి బోసి నవ్వుతో నా వంక చూస్తున్నారు.

"స్వామి దర్శనం చేసుకుంటావా?" అన్నారు.

మాట్లాడకుండా లేచి పాదరక్షలు విడిచి లోనికి వెళ్ళాను.

గర్భగుడిలో కాస్త చీకటిగా ఉన్నా, చెన్నకేశవుని ముందున్న నూనె దీపం ఆ చీకటిని పారద్రోలే యత్నం చేస్తోంది.

ముకుళిత హస్తుడనయి స్వామి విగ్రహం ముందు శిరస్సు వాల్చి కళ్ళు మూసుకున్నాను.

కనుల ఎదుటనుండి ఏవో వెలుగురేఖలు తీగెలుగా సాగి జారిపోతున్న ట్లనిపించింది. మనసును పునీతం చేస్తున్నట్లు గుడిగంటలు మోగాయి.

మెల్లగా కనులు విప్పి చూశాను.

నాకు కాస్త ఎడంగా గర్భగుడి గడపకు దగ్గరగా నిలబడి ఉంది లలిత. ఆమె చేతిలోని పూలసజ్జ, కొబ్బెర కాయి అందుకుంటున్నారు పూజారి. నేను దైవ సాన్నిధ్యమన్న సంగతే మరిచి లలితను చూస్తూ ఉండిపోయాను.

నెమలికంఠం రంగు పట్టుచీర నూనెదీపం కాంతిలో వింతగా మెరుస్తోంది. నుదుట నయాపైసంత కుంకుమబొట్టు. కనులకు రాసుకున్న కాటుక చిన్నగా సాగి కొలకుల నుండి విల్లులా వంపులు తిరిగింది. కమరెప్పల పైన ఒకటి రెండు స్వేదకణాలు నిలబడి చోద్యం చూస్తున్నాయి. అంత అందమయిన కనురెప్పల నుండి జారిపోవటం ఇష్టం లేక కాబోలు, అక్కడే పలచగా పరుచుకుంటున్నాయి. మెడలోని లాకెట్ అందమయిన వక్షాన్ని వదల్లేక గుండెలమధ్య మెత్తగా ఒదిగిపోయింది.

పూజారి ప్రసాదాన్ని ఆమె చేతిలో ఉంచుతూ 'శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు' అంటూ ఆశీర్వదించారు. లలిత చిన్నగా నవ్వుకుంటూ కొబ్బరిచెక్కలోని నందివర్ధనాన్ని జడలో తురుముకొంది.

ఇద్దరం మెల్లగా బయటకు వచ్చేశాం. పూజారి గుడి తలుపులు వేసి తాళాలు బిగించి వెళ్ళిపోయారు. గుడి వెనక భాగంలో పెద్ద నూరు వరహాల చెట్టుంది. చెట్టు మొదట్లోని సిమెంటు చప్టామీద కూలబడ్డాను.

తియ్యని వాసనతో పూలన్నీ నేలరాలి ఉన్నాయి.

నాకు కాస్త ఎడంగా లలిత కూర్చుంది. తల దించుకుని నూరు వరహాల పువ్వుల రెక్కలు తుంచి వెనక గొట్టానికి అమర్చి పువ్వుని ముద్దగా, ముద్దుగా తయారు చేస్తోంది.

"లలితా!" అన్నాను.

ఇలా ఏకాంత ప్రదేశంలో లలితతో మాట్లాడ్డం ఇదే ప్రథమం. నా గొంతు నాకే వింతగా ధ్వనించింది.

"ఊఁ!" అంది తల ఎత్తకుండానే.

"నాకు రైల్వేలో ఉద్యోగం వచ్చింది. ఇంతకంటే మంచి ఉద్యోగం. జీతం ఎక్కువ. అందుకే ఇక్కడ మానేసి పాట్నా వెళ్ళిపోవటానికి నిశ్చయం చేసుకున్నాను" అన్నాను.

లలిత ఏమీ మాట్లాడలేదు.

"మన పరిచయం కొద్ది నెలలదే అయినా, ఇద్దరం మానసికంగా బాగా దగ్గరకు వచ్చాం" అన్నాను.

"అవును" అంది లలిత.

నాకు ఏదో ఆవేశంగా చెప్పాలని ఉంది. కాని, మాట్లాడుదామంటే భాష దొరకటం లేదు. భాషకు అందని భావాలు ఏవో గజిబిజిగా మెదడులో దొర్లుతున్నాయి.

"లలితా! నేను వెళ్ళిపోతున్నానంటే నీకు బాధగా లేదా?"

ఆ మాటలకు తలఎత్తి నా వంక చూసింది లలిత.

అందమయిన ఆమె కనుకొలకుల్లో అస్పష్టంగా రెండు కన్నీటి బిందువులు జీరాడుతున్నాయి.

రుమాలుతో కనులు ఒత్తుకుంది.

వెంటనే చిన్నగా నవ్వేసింది. హోరున వర్షం కురిసి వెలిశాక ప్రకృతిమీద పరుచుకున్న నీరెండ లాటి నవ్వు.

"మీరు వెళ్ళిపోవటం నాకు చాలా బాధగా ఉంది. నేను వెళ్ళటం మానెయ్యమంటాను— మానేస్తారా?" బొటనవేలి చుట్టూ చీరచెంగు ముడేసుకుంటూ అంది.

"ఓ! మానేస్తాను" అన్నాను.

"భలేవారు మీరు! అంత మంచి ఉద్యోగం మానేసి ఇక్కడ ఉండిపొమ్మంటే ఉండిపోతారా? ఊరికే సరదాగా అన్నాను. మీకు ఎంతో భవిష్యత్తు ఉంది. హాయిగా వెళ్ళి ఉద్యోగం చేసుకోండి."

కొంతసేపు నిశ్శబ్దం మా మధ్య రాజ్యమేలింది. మసకచీకట్లు ముసురుకొంటున్నాయి.

తెల్లని నూరు వరహాల పూలు అప్పుడప్పుడు రాలి మా చుట్టూ పడుతున్నాయి.

"లలితా! నే నంటే నీ కిష్టమేనా?"

లలిత సమాధానం చెప్పలేదు.

"ఏం లలితా? మాట్లాడవేం?" గోముగా అడిగాను.

"ఇష్టమే!" అంది మెల్లగా.

"అయితే, మనిద్దరం పెళ్ళి చేసుకుందాం!" అన్నాను.

కింది పెదాన్ని పైపంటితో నొక్కిపట్టి మెల్లగా తల ఎత్తి నా వంక చూసింది.

"ఇష్టం వేరు, ప్రేమ వేరు!" అంది గట్టిగా ఊపిరి పీలుస్తూ.

అర్థం కానట్టు ఆమె వంక చూశాను.

లలిత మౌనంగా ఉండిపోయింది.

"అయితే, నీకు నా మీద ప్రేమ లేదా?"

ఈ ప్రశ్నకుకూడా లలిత సమాధానం చెప్పలేదు.

"ఆ వేళ, నీ పెళ్ళి చూపులవాడు ప్రసాదరావుతో ఏమని చెప్పమన్నావో గుర్తుందా?" అన్నాను మళ్ళీ.

"గుర్తుంది. ఆ సంబంధాన్ని తప్పించుకునేందుకు అలా చెప్పమన్నాను."

"అయితే, నువ్వు నన్ను ప్రేమించటం లేదా, లలితా?"

నా గొంతు నాకు తెలియకుండానే బొంగురు

## తప్పు — ఒప్పు

తప్పు చెయ్యటం మానవ సహజం కానీ, అవివేకి ఆ తప్పునే ఒప్పును కుంటాడు. వివేకి తప్పు తెలుసుకుని అభిప్రాయాన్ని మార్చుకుని ఋజు మార్గంలోకి వస్తాడు. అజ్ఞాని, అవివేకి తమ మార్గాన్ని, నమ్మకాన్ని చస్తే మార్చుకోరు.

—ఆర్నాల్డ్

పోయింది. ఒడలంతా ఏదో నీరసం ఆవహించినట్లయింది.

"క్షమించండి, కృష్ణా! నాకు కొంత గడువిస్తే ఈ విషయం గురించి మీకు సమాధానం చెప్పగలను. కాని, మీరు నన్ను అపార్థం చేసుకోవద్దు!" అంది.

నాకు ఏం మాట్లాడాలో తోచలేదు. గుండెల్లో దిగులుగా ఉంది. లలిత ఒళ్లో తల వాల్చి బావురుమని ఏడవాలని ఉంది. ఏదో బేలతనం నన్నాక్రమించింది.

'నాకు తెలియకుండానే నేను లలితను ఇంతగా ప్రేమించానా?' అనిపించింది.

లలిత కుడిచేతిని నా రెండు చేతుల్లోకీ తీసుకుని మృదువుగా నొక్కాను. ఆమె చేతివేళ్లు విద్యుత్కణికల్లా కాలిపోతున్నాయి. నా రెండు చేతుల మధ్యా ఏవో జీవరాసులు ప్రాకుతున్నట్లు ఆమె చేతి నరాల్లోని రక్తం కదలిక స్పష్టంగా తెలుస్తోంది.

"పదండి! ఇక వెళదాం!" అంటూ నా చేతుల మధ్యనుండి తన చేతిని సుతారంగా వదిలించుకుంటూ లేచి నిలబడింది. నేనూ లేచి నిలబడ్డాను.

"నీ నిర్ణయాన్ని పదిహేను రోజుల్లో నాకు రాస్తావుగా. ఇదిగో నా అడ్రెసు. నేను నా మిత్రునితో ఉంటాను. ఈ చిరునామాకు రాస్తే నాకు ఉత్తరం అందుతుంది" అంటూ జేబులోని అడ్రెసు కాగితాన్ని ఆమె కందించాను.

"తప్పకుండా రాస్తాను" అంటూ ఆమె ఆ కాగితాన్ని తీసుకుంది.

"నువ్వెళ్లు, లలితా, నేను కాస్సేపు ఆగి వస్తాను" అన్నాను.

నా సందేహాన్ని గమనించినట్టుంది.

"పరేం ఫర్వాలేదు! ఇద్దరం కలిసే వెళదాం!" అంది.

ఇద్దరం మౌనంగా నడిచి ఇల్లు చేరుకున్నాం. వీధి వరండాలో ఆదిశేషమ్మగారు, జానకిరామయ్యగారు కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

గేటు చప్పుడు విని, "ఇంతవరకూ ఉండిపోయారేమిటే?" అంటూ ఆదిశేషమ్మగారు లేచి నిలబడ్డారు.

"కోనేరుమండి మెల్లగా నడిచి వచ్చాం. కృష్ణమూర్తిగారు తోడున్నారు కదా?" అంటూ లోపలికి వెళ్లిపోయింది.

నేను రూములోకి వెళ్లబోతూంటే— "ఈ పూటకి మా ఇంట్లోనే భోజనం చెయ్యాలి?" అన్నారు ఆదిశేషమ్మగారు.

"అబ్బే! ఎందుకండీ?" అంటూ తప్పించుకోబోయాను. కాని, ఆవిడ పట్టు వదల్లేదు.

ఆ రాత్రి వారి ఇంట్లోనే భోజనం చేశాను. లలితే స్వయంగా వడ్డించింది. బలవంతం చేసి రోజూ కంటె ఎక్కువ తినిపించింది.

ఎనిమిదిన్నరకు రిక్షాలో సామాను ఎక్కించి ఇంట్లో అందరి వద్దా సెలవు తీసుకుని బయలుదేరాను. రిక్షా సందు మలుపు తిరిగి ట్రంకురోడ్డు ఎక్కేవరకూ గేటు దగ్గర లలిత నిలబడి చూస్తూనే ఉంది!

* * *

నేను 'డిప్లమా' మొదటి సంవత్సరం చదువుతూ ఉండగా, 'కెమిస్ట్రీ'లో "కెటలిస్ట్"ను గురించి చదివిన జ్ఞాపకం నాకింకా బాగా ఉంది.

రెండు వేర్వేరు రకాల మూలపదార్థాలు కలిసి కొన్ని అనుకూల పరిస్థితులలో రసాయనిక పరిణామం చెంది, ఒక కొత్త మిశ్రమంగా మారుతాయి. అయితే, ఈ రకమయిన మార్పుకి కొన్ని సమయాల్లో 'కెటలిస్ట్' అవసర మవుతుంది. 'కెటలిస్ట్' కేవలం తన ఉనికితో రెండు మూలకాల రూపాల్ని మార్చి కొత్త మిశ్రమం తయారుకావటానికి ఉపకరిస్తుంది కాని, తాను మాత్రం ఏ విధమయిన శాశ్వతమైన మార్పునూ పొందకుండా తన రూపంలోనే మిగిలిపోతుంది.

జీవితంలోని సంఘటనలు కొన్నింటిని ఈ రకమయిన మార్పులకు అన్వయించుకోవచ్చునని లలిత నుండి నాకు ఆ ఉత్తరం వచ్చాక అర్థమయింది.

స్త్రీ పురుషునికి అర్పించటానికి దాచుకున్న ప్రేమ, పురుషుడు స్త్రీ పొందు కోసం పడే ఆరాటం— ఇవి రెండూ జీవనయాత్రలోని యౌవనకాలంలో వివాహ వ్యవస్థగా రూపొందుతా యనుకుంటాను.

లలిత చాలా తెలివయినది. అందులో సందేహమేమీ లేదు. తల్లి గొంతుకకూ, తండ్రి మంచితనానికీ ఒదిగినట్లు కనిపించినా, తన ఇష్టాయిష్టాలను మాత్రం చంపుకుని వ్యవహరించలేదు. అందుకే అందమయిన లలిత ప్రేమకథకు నేను 'కెటలిస్ట్'గా మాత్రమే మిగిలిపోయా ననిపించింది.

లలిత రాజమండ్రి నుండి వ్రాసిన ఉత్తరం ఇది:

"కృష్ణా!

పిచ్చిగీతల్లా విడిపోయిన భావాలను పాదివి పట్టుకుని నన్ను క్షమించమని అర్థిస్తూ మీ కీ లేఖ ప్రారంభిస్తున్నాను. ఒక మంచి మనిషి జీవితంతో చెలగాటం ఆడాననీ, ఒక సున్నితమయిన మనసును మభ్యపెట్టాననీ నాకు తెలుసు. అయినా, ఏం చెయ్యను? నేను చాలా స్వార్థపరురాల్ని.

మీరు ఆ రాత్రి బయలుదేరి వెళ్లిపోయారు కదూ? కొద్ది గంటల తరవాత ఆ రాత్రే నేనూ ఇంట్లోంచి పారిపోయి రాజమండ్రి వచ్చేశాను! పారిపోయి కాదు— మీతో లేచిపోయి వచ్చాశాను! గాభరా పడకండి. మీతో లేచిపోతున్నట్లూ, కొంత కాలం వరకూ నా కోసం వెతకవద్దనీ, మళ్లీ నేనే వస్తాననీ ఇంటి దగ్గర ఒక ఉత్తరం వ్రాసిపెట్టి ఇంట్లోంచి వచ్చేశాను.

చూశారా, నే నెంత స్వార్థపరురాలినో? మీరు వెళ్లిపోయాకకూడా నా అవసరం కోసం మీ పేరు వాడుకున్నాను.

అమ్మకు, నాన్నగారికి మీ మీద కొంత గౌరవం ఉంది. మీతో వెళ్లిపోయానంటే కొంతకాలం నన్ను వెదికే ప్రయత్నం చెయ్యరు. ఈ రహస్యాన్ని జాగ్రత్తగా వాళ్లే కాపాడుతారు.

కాలం ఎంతటి గాయాన్నయినా మాన్పుతుందని నమ్మకం ఉంది. నేను చేసిన పని కొంత కాలం పోయాక వెళ్లి వాళ్లకు చెపితే నన్ను క్షమించగల రన్న నమ్మకం నాకుంది.

ఇంతకూ అసలు విషయం మీకు చెప్పలేదు కదూ? మీరు మా ఊరు రాకముందు మా ఇంట్లో మాధవరావుగారని ఒక సూపర్‌వైజర్ ఉండేవారు. నేను కాలేజీనుండి సెలవులకని ఇంట్లో కొచ్చినప్పుడు ఆయన స్నేహం ఏర్పడింది. మా స్నేహం అచిరకాలంలోనే విడదీయలేని బంధంగా మారింది. నేను ఆయన్ని ప్రేమించాను. నా సర్వస్వాన్నీ ఆయనకు అర్పించుకున్నాను. అయితే నాకూ, ఆయనకూ మధ్య కులవ్యవస్థ అడ్డుగోడగా నిలిచింది. మా ఇంట్లో ఈ వివాహానికి ఒప్పుకోరని నాకు తెలుసు. అయినా, నా జీవిత భాగస్వామిని ఎన్నుకునే విషయంలో నేను ఆత్మవంచనకు పాల్పడదలుచుకోలేదు.

కృష్ణా! మాధవరావుగారికి అందమయిన మనసుంది. నన్ను అమితంగా ప్రేమిస్తున్నారు. కుల మేదయితేనేం, గుణం ఉండాలి కాని? మతమేదయితేనేం, మనసు ఉండాలి కాని?

మే మిద్దరం రహస్యంగా వివాహం చేసుకుందామని ఒక నిశ్చయానికి వచ్చాం. ఆ సమయంలో మాధవరావుగారికి రాజమండ్రి ట్రాన్స్‌ఫరయిపోయింది. చిన్నాన్నగారింటికి వెళ్లాలనే నెపంతోనూ, కాలేజీ సర్టిఫికేట్ల కనీ తరుచు రాజమండ్రి వచ్చి ఆయన్ని కలుసుకునేదాన్ని.

ఈలోగా అమ్మ నా కోసం సంబంధాలు వెదకటం ప్రారంభించింది. ఆ వచ్చిన సంబంధాన్ని తప్పించుకునేందుకు మిమ్మల్ని సాధనంగా వాడుకున్నాను. అందుకు మన్నించండి.

మీరుకూడా ఆ ఊరు వదిలేస్తారని తెలియటంతో నాకున్న ధైర్యం కాస్త తగ్గిపోయింది. మీ సహాయంతో ఈ సమస్యను కొంతవరకూ నెగ్గుకు రాగలననుకున్నాను. కాని, మీరు వెళ్లిపోవటంతో ఆ ఆశకూడా హరించిపోయింది. అందుకే మీరు వెళ్లిన రాత్రే నేనూ రాజమండ్రి పారిపోయి వచ్చేశాను. ప్రస్తుతం వారితోనే ఉంటున్నాను.

ఇంతకుముందే మా వివాహం గురించి రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరు చేయించాం.

రేపే మా వివాహం.

నేను చేసే పనికి మీ ఆశీస్సులు సర్వదా ఉంటాయని విశ్వసిస్తున్నాను. మీ సహాయానికి కృతజ్ఞురాల్ని.

క్షమించమని మరో మారు అర్థిస్తూ . . .

—స్నేహితురాలు లలిత." ★

